

హస్తకళలకు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వరంగల్ జిల్లా జనగామ మండలం, పెంబర్తి గ్రామంలో కల్లుగీత వృత్తి కుటుంబంలో అంబాల మల్లాగౌడ్, పెంటమ్మ దంపతులకు జన్మించాను. చిన్నతనం నుండి గౌడ్ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వృత్తిలో గౌడులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పనిచేస్తూనే వృత్తికి సంబంధించిన అనేక విషయాలపైన పరిశోధన చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు పూర్తి అవుతున్నా గీత వృత్తిలో ఆధునికీకరణ రాకపోవడంతో పాటు గీత వృత్తి సంక్షోభంలో పడింది. దీనికి ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యం, పరిపాలకులు మనవారు లేక పోవడం, ప్రస్తుత ప్రపంచకీకరణలో చేతివృత్తులన్నీ సంక్షోభంలో ఉన్నవి. ప్రపంచీకరణలో గౌడుల గీత వృత్తి స్థానం ఎక్కడ అంటే శూన్యమే. ప్రస్తుతం గీత వృత్తి ఆధునీకరణవైపు పయనించాలి. దానికి ప్రభుత్వాలపై వత్తిడి తేవాలి. వృత్తి సంఘాలు, కుల సంఘాలు రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలి. దానితోపాటు విద్య, ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాల్లో గౌడులు రాణించాలని, గౌడ, కల్లు గీత ఉద్యమాల్లో నిరంతరం పనిచేయడం జరుగుతుంది. ఈ సందర్భంగానే గౌడుల జీవన విధానంపై సురాపానం కల్లుగీత ఫిలిం డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయడం జరిగింది. గీత వృత్తిలో మరణాలు ఎన్నాళ్ళు, ప్రచురణలు, నా స్వీయరచనలో వెలువడ్డాయి. నిరంతరం గౌడ, కల్లుగీత ఉద్యమంలో పనిచేస్తూనే ఎన్నో ప్రముఖ పత్రికలకు వ్యాసాలు రాయడం, గౌడ ఉద్యమ పత్రికలకు సహకరించడం, అందులో భాగంగానే నా భావాలను మీతో పంచుకోవడానికి అనేక సంవత్సరాలుగా పరిశోధన చేసి రాసిన గౌడుల చరిత్రను గౌడ్ అస్థిత్వం పుస్తక రూపంలో తీసుకురావాలని చేసిన ప్రయత్నాన్ని ఆదరిస్తారని ఆశిస్తూ....

మీ

అంబాల నారాయణగౌడ్




ముద్రణ : మల్లగౌడు సాహితి సంస్థ, హైద్రాబాద్.
Cell : 9949652024

గౌడ్ అస్థిత్వం



గౌడ్ అస్థిత్వం

అంబాల నారాయణ గౌడ్



మల్లాగౌడ్ సాహితీసంస్థ

హైదరాబాద్

గౌడ అస్థిత్వం
ప్రచురణ : జులై, 2008

రచన : అంబాల నారాయణ గౌడ్

ముద్రణ / ప్రతులకు :
మల్ల గౌడ్ సాహితీ సంస్థ
అంబాల నారాయణ గౌడ్
C/o గ్లోబల్ ఇన్ఫోటెక్, 1-8-4/3, స్ట్రీట్ నెం. 13,
చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్ : 9949652024

ద్వితీయ ముద్రణ
ప్రతులు : 2000
వెల : రూ.50/-

డి.టి.పి.
మా డిజిటల్ ఆర్ట్స్ చిక్కడపల్లి, హైదరాబాద్.
ఫోన్ : 040-66106757, 9985856757

కవర్ పేజ్ డిజైనింగ్
గ్లోబల్ ఇన్ఫోటెక్,
చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్ : 9966311103

ప్రింటింగ్
శ్రీ సాయి కేశవ గ్రాఫిక్స్ - చిక్కడపల్లి, హైదరాబాద్.
సెల్ : 9848905744, 9885644689.

అంకితం



నేను రాసిన గౌడ అస్తిత్వం పుస్తకాన్ని మా నాన్నగారు అంబాల మల్లగౌడ్ ప్రముఖ జానపద రచయిత, రంగస్థల నటుడు, గౌడుల అభ్యున్నతికోసం నిరంతరం పాటల ద్వారా, రచనల ద్వారా చైతన్య పరచిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మృదుభాషి, కరుణా మయుడైన ఆయనకు నా ఈ పుస్తకం అంకితం.

మా నాన్నగారి ప్రభావం నాపై ఎంతో ఉంది. 1950వ సంవత్సరంలోనే ఆయన గౌడుల చైతన్యం కోసం ఎన్నో రచనలు చేశారు. గౌడ శ్రమజీవుల శంఖారావం, గీత పరిశ్రమ మొదలగు పుస్తకాలను ముద్రణ చేయించారు. కాంట్రాక్టు సిస్టంకు వ్యతిరేకంగా ఆ రోజుల్లోనే ఎన్నో పోరాటాలు చేశారు. ఆ ఉద్యమంలో రెండు నెలల జైలు జీవితం వరంగల్ సెంట్రల్ జైలులో గడిపారు. కులవీరుడు సర్దార్ పాపన్న బుర్రకథను రచించి ప్రదర్శనలు ఇచ్చారు. అదే సందర్భంలో కాశినాదంగారి నుండి వెలువడే గౌడ పత్రికకు సహసంపాదకుడిగా వ్యవహరించి అనేక వ్యాసాలు రచించారు. నిజం చెప్పాలంటే కుటుంబం గురించి ఎంత ఆలోచన చేసారో, సమాజం కోసం, కులవృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సాహిత్యం, జానపద కళలగురించి అంతే ఆలోచించేవారు. దురదృష్టం ఏమిటంటే మాది పెద్దకుటుంబం కావడం వల్ల గీతవృత్తి చేయడం వల్ల, వెలుగులోనికి రాలేకపోయారు. కుటుంబ బాధ్యతలు అన్నీ తీర్చిన నాన్నగారికి ఎక్కడి నుండో మాయదారి పక్షవాతం వచ్చి పదిహేను సంవత్సరాలు పీడించింది. ఎంతో మెరుగైన వైద్యం చేయించినప్పటికీ ఫలితంలేక 23 ఆగస్టు, 2007 రాత్రి 10.30 గంటలకు పరమపదించారు.

ఒక విధంగా నన్ను నిరంతరం గైడ్ చేశారు. కష్టాలు వచ్చినప్పుడు సమస్యల పరిష్కారం చూపేవారు. ఎంతో విలువైన వ్యక్తి ఆయన. ఇకలేరు అంటేనే నాకు బాధ అందుకే ఈ పుస్తకం ఆయనకు అంకితం.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ...

అంబాల నారాయణ గౌడ్

అభినందనలు

గౌడుల రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యం కోసం నారాయణ గౌడ్ రచనలో వెలువరుతున్న 'గౌడ అస్థిత్వం' అనే పుస్తకం గౌడుల దీర్ఘకాలిక సమస్యలకు మూలాలు వెతికే విధంగా ఉంది. ఇందులో ఎన్నో సమస్యలను చర్చకు తీసుకువచ్చాడు. ఒకవైపు కల్లుగీత ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూనే వృత్తికి సంబంధించి విశ్లేషణాత్మకమైన వ్యాసాలు రాస్తున్నాడు. నారాయణ గౌడ్ రాసిన పుస్తకం గౌడ్ వృత్తిలోని సమస్యలకు మార్గం చూపుతుందని ఆశిద్దాం!

చింతల వజ్రం గౌడ్
ఎడిటర్, గౌడవాణి
చిక్కడపల్లి.

గౌడకుల సమగ్ర దర్శని

ఇది పీడిత ప్రజల పోరాటాల యుగం. ఎవరి చరిత్రను వారు పరిశీలించి, పరిశోధించి, సమాజంలో చర్చకు పెట్టవలసిన చారిత్రక సందర్భం, చరిత్రలో ఎవరిదిపై చేయి? అసలు చరిత్ర అంటే ఏమిటి? ఇదే నేడు మనముందున్న మౌలికమైన ప్రశ్న. శ్రమ, శక్తికి సంబంధంలేని అణుఉత్పాదక వర్గాల వంకర సంకర రాజకీయ నిర్మాణంలో చరిత్ర అంతా అస్తవ్యస్తం అయ్యింది. నిజానికి ఈ దేశ చరిత్ర అంటే ఈ దేశంలో ఉన్న ఉత్పత్తి వర్గాలది, ఉత్పత్తి కులాలది, శ్రమజీవులది. ఏ గ్రామం వెళ్ళినా మాదిగ వాడల్లో, కుమ్మరి వాముల్లో, కమ్మరి కొలుముల్లో, కల్లు మండువాల్లో సమాజ మనుగడకు దారులు వేస్తూ, జీవనం వెళ్ళదీస్తూ ఉంటారు. వారే శ్రమమూర్తులు. వారి చరిత్రే ఈ దేశ చరిత్ర. గత కొంత కాలంగా అంబాల నారాయణ గౌడ్ చేస్తున్న ప్రయత్నం అభినందించదగ్గది. సామాజిక, సాహిత్య రంగాల్లో అనేక రచనలు వెలువరుస్తున్న నారాయణ గౌడ్ ఎదిగివస్తున్న యువ మేధావి, రచయిత. స్వతహాగా పూర్తికాలం ఉద్యమకారుడైన నారాయణ తన ఉద్యమ అనుభవంలోంచి వెలువడే రచనల్లో జీవం ఎక్కువగా ఉంటుంది. సాగరతీరాల్లో శేద తీరుతూ చేసే రచనల్లో లేని ప్రపంచాన్ని ఊహిస్తూ, కాల్పనిక కవితలు, నవలల్లో సజీవత ఉండదన్నది నా అభిప్రాయం. ఆచరణలో నిగ్గుతేలిన అంశాలను అనుభవంలోంచి వెలువడ్డ అభిప్రాయాలను పుస్తకంగా తీసుకువస్తున్న ఈ రచయిత రేపటి రాజ్యానికి నిచ్చెన వేస్తున్నాడు. గౌడకుల సమస్యలనే కాదు, వాటి నివారణకు కూడా బాటలు చూపిస్తున్నాడు. బానిసత్వం పోవాలంటే, వృత్తిని రక్షించుకోవాలంటే రాజ్యాధికారమే పరిష్కారమని పోరాటం చేసిన తెలంగాణ జాతిరత్నం సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కుల సమస్యలకు శాస్వత పరిష్కారం గౌడ రాజ్యాధికారమే అన్నది నారాయణ అభిప్రాయం. తన ఆలోచనలు పాపన్న సిద్ధాంతాలను భూమికగా దళిత, బహుజన రాజ్యాధికారం కోసం నడుం బిగించాలని పిలుపునిస్తున్నాడు తాను నిలబడ్డ బహుజన పోరాట భూమినుండి.

దొమ్మాట వెంకటేశ్
జర్నలిస్టు

గౌడ్‌లపై ఎందుకు వివక్ష?

రాష్ట్రంలో చేతి వృత్తులన్నీ ప్రపంచీకరణ వల్ల అంతరించిపోగా చావుతప్పి కన్నులొట్టపోయినట్లు అంతో ఇంతో కల్లు గీతవృత్తి రాష్ట్రంలో జీవంతో ఉంది. నేటి ప్రభుత్వ విధానాలవల్ల అది కూడా తీవ్ర ప్రమాదంలో పడింది. జి.ఓ. 767 ప్రధానోద్దేశం 50 కి.మీ. చెట్టుపరిధి దాటితే సొసైటీలు రద్దు అవుతాయి. ఈ జి.ఓ. అమలు కల్లు గీత కార్మికులపై కక్షసాధింపు చర్య తప్ప మరొకటి కాదు. కల్లులో కల్తీ ఉంటే, కల్తీచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. కల్తీని నిరోధించడానికి తాటి, ఈత వనాల కోటాలు పెంచాలి. ప్రజలకు మంచి కల్లు అందేలా చూడాలి. కానీ ప్రభుత్వ చర్య ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లును తగులబెట్టినట్లు ఉంది.

రాష్ట్రంలో చీప్‌లిక్కర్, నాటుసారా, గుడుంబా తాగి వందలాది మంది చనిపోతున్నారు. ప్రభుత్వం వాటిని ఎందుకు నిషేధించడం లేదు? విదేశీ శీతల పానీయాల్లో మోతాదుకు మించి క్రిమిసంహారక పదార్థాలు ఉన్నాయని సర్వేలు ముక్తకంఠంతో చెప్పాయి. దీనిపై వేసిన పార్లమెంటరీ కమిటీ కూడా ఆ సంగతిని నిర్ధారించింది. మరి వాటిని ఎందుకు నిషేదించడం లేదు? కుక్కను చంపాలంటే పిచ్చికుక్క అని నిందవేసి చంపినట్లు, గీతవృత్తిని నేడు కల్తీ కల్లు పేర నిషేధించడం సామాజికంగా అభివృద్ధి చెందుతున్న గీతకార్మికులను అణగదొక్కడానికే తప్ప మరొకటి కాదు. ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయరంగ సంక్షోభంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చేనేత వృత్తిదారులు కూడా ఆ దారిలోనే ఉన్నారు. కల్లు దుకాణాలు మూతపడడంతో రాష్ట్రంలో ముగ్గురు కల్లు కాంపౌండ్ కార్మికులు ఆత్మహత్య చేసుకొన్నారు. తరతరాలుగా వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గీతకార్మికుల ఉపాధిని హరించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది?

కార్మికుల పని హక్కును హరించడం రాజ్యానికి పాలకులకు అరిష్టం తప్ప మరొకటి కాదు. గ్రామాలలో నూతన విధానం మేలు చేస్తోంది. గ్రామాల్లో కార్మికులకు జరిగే మేలు ఏమీ లేదు. అరవై సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. గీత కార్మికులకు ఏర్పాటుచేసిన కార్పొరేషన్‌లో నిధులు లేవు. ప్రభుత్వానికి కోట్లరూపాయల పన్నులు చెల్లిస్తున్న వారి అభివృద్ధికి నిధులు కేటాయించడంలేదు. గీతకార్మికులకు వైద్య, విద్య, గృహవసతి వంటి మౌలికసదుపాయాలు నేటికీ కలగానే ఉన్నాయి. దేశంలోనే తాటి, ఈత వనసంపద మనరాష్ట్రంలో పుష్కలంగా ఉంది. వీటిని ప్రక్క రాష్ట్రంలో ఉపయోగించుకుంటున్నట్లు మన రాష్ట్రంలో ఎందుకు ఉపయోగించరు? తమిళనాడు, కేరళలో తాటి బెల్లం, చక్కెర, చాక్లెట్ తదితర ఆహార పదార్థాల తయారీకి ప్రోత్సహించినట్లు మన ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడంలేదు? ప్రభుత్వ విధానాలు విడదీసి పాలించే విధంగా ఉన్నాయి. మొదట రాజధాని హైదరాబాద్‌లో, దాని ప్రక్కన గల రంగారెడ్డిలో గీతవృత్తిని నిషేధిస్తే ఆ తర్వాత రాష్ట్రం మొత్తంలో నిషేధించడం తేలికవుతుందని ప్రభుత్వం ఉద్దేశ్యంలా కనబడుతోంది. కుండకు చిల్లు పడితే కుండలో నీరు మొత్తం ఖాళీ అయినట్లు గుండెకాయలాంటి హైదరాబాద్‌లో నిషేధించడం ద్వారా కల్లుగీత వృత్తిని పూర్తిగా అంతం చేయడం ప్రభుత్వం ఉద్దేశ్యమై ఉంటుంది. చీప్‌లిక్కర్ వ్యాపారులు, కాంట్రాక్టర్ల ఒత్తిడికి తలొగ్గి కల్లుగీత వృత్తిని అణగార్చడమే ఈ ప్రభుత్వం ముఖ్యోద్దేశ్యమై ఉంటుంది. అంతే తప్ప మరొకటి కాదు. ఇదే వైఖరిని కొనసాగిస్తే రాబోయే కాలంలో కల్లుగీత వృత్తిదార్ల ఆగ్రహానికి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు.

గౌడ్‌లపై పార్టీలు చిత్తసుద్ధి వహించాలి

రాష్ట్ర జనాభాలో పదవశాతం ప్రజానీకం కలిగి, ప్రతి రాజకీయ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న గౌడులకు రాజకీయంగా, కులవృత్తి పరంగా తీరని అన్యాయం జరుగుతోంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ప్రభుత్వం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్రంలోని అనేక పట్టణాలలో కల్లును నిషేధించి మద్యం షాపులకు, బార్లకు విచ్చలవిడిగా అనుమతులివ్వడం గమనిస్తే, గౌడకులాన్ని, కల్లుగీత వృతిని అగ్రకుల పాలకవర్గాలు ఎంత పెద్ద ఎత్తున అణచి వేతకు గురిచేస్తున్నాయో తెలుస్తుంది.

స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు రాజకీయంగా ఎంతో చైతన్యంతో వీరోచితమైన పోరాటపటిమ కనబరచినవారు గౌడ్లు. అందుకు నిదర్శనంగానే 'దున్నే వానికే భూమి'తో పాటు, 'గీసే వాడిదే చెట్టు' అన్న నినాదం కూడా ముందుకు వచ్చింది. దీనినిబట్టి, వ్యవసాయరంగం తర్వాత వృత్తి కులాలలో గౌడ్‌లది ఎంత ప్రాధాన్యత కలిగిన పాత్రో తెలుస్తుంది. స్వాతంత్రం వచ్చిన తర్వాత వివిధ రాజకీయ పార్టీలు గీతకార్మిక సంఘాలను అనుబంధ సంఘాలుగా ఏర్పాటు చేసుకొన్నాయి. తద్వారా గౌడ్‌లను చెప్పుచేతల్లో ఉంచుకొని వారు అటు రాజకీయంగా ఎదగకుండా, ఇటు ఉజ్వల భవిష్యత్తు ఉన్న కల్లు గీత వృత్తి ఎదగకుండా అడ్డుకొని తీరని ద్రోహం చేశాయి. ప్రధానంగా స్వాతంత్ర్యం అనంతరం గౌడ్‌లు అత్యధిక సంఖ్యలో కమ్యూనిష్టులవైపు చేరి, ఆ పార్టీ నిర్మాణానికి పునాదులు వేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఇంతచేసినా కమ్యూనిస్టు పార్టీల వల్ల గౌడ్‌లకు ఒరిగింది ఏదీలేదు. ఆ పార్టీలు ఒకరిద్దరికి అవకాశం ఇచ్చినా అది చెప్పుకోదగ్గది కాదు. ఈ రాజకీయ పార్టీల్లో నాయకత్వం అగ్రకులాల చేతుల్లో ఉండడమే

ఇందుకు కారణం. ఇప్పటికైనా ఈ పార్టీలు కల్లుగీతను ఆధునీకరించాలని, కోట్లాది రూపాయల ఆదాయం చేకూరుస్తున్న బార్లు, మధ్యం దుకాణాలకు అనుమతులు గౌడ్‌లకు తప్ప ఇతరులకు ఇవ్వవద్దని పోరాడాలి. ఇది జరగకుంటే, గ్రామీణ ప్రాంతాలలో మధ్యం ఏరులై పారి సంప్రదాయ, దేశీయ పానీయమైన కల్లుకనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

పాలక పార్టీలు గత అరవై సంవత్సరాలుగా అనేకసార్లు కల్లుగీత వృత్తిపై నిర్బంధాలు, ఆంక్షలు, నిషేధాలు విధిస్తూనే ఉన్నాయి. అనేక పన్నుల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుస్తున్నా, ఎంతో భవిష్యత్తు కలిగిన కల్లుగీతను ప్రోత్సహించడంలేదు. కల్లును సీసాలలో భద్రపరచి అంతర్జాతీయ మార్కెట్‌ను కల్పించవచ్చు. అందుకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధిపరచవచ్చు. కల్లుద్వారా నీరా, చక్కెర, బెల్లం, చాక్లెట్లు, స్పిరిట్, జామ్ తయారుచేయవచ్చు. తాటి చెట్లద్వారా వ్యవసాయ పనిముట్లు, గృహోపకరణాలు తయారు చేయవచ్చు. వీటి గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు.

గ్రామీణ వ్యవసాయ రంగంతోపాటు ప్రతి వృత్తికులంలో ఎంతో సాంకేతికత వచ్చినా, గీత వృత్తిలో మాత్రం రాలేదు. రోజూ రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో చెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత వృత్తి పనివారిగురించి వింటూనే ఉంటాము. ఇలా మరణించినవారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. ఇందుకు ఒక శాస్త్రీయమైన పరిష్కారం కనిపెట్టవలసిన అవసరం అటు ప్రభుత్వంపైనా, ఇటు కల్లుగీత సంఘాలపైనా ఉంది. అరవై సంవత్సరాలు దాటిన వృద్ధులకు వృద్ధాప్య ఫించన్‌గా వెయ్యి రూపాయలు అందించాలి, ప్రతి గ్రామానికి తాటి, ఈత చెట్లు పెంపకానికి అయిదు ఎకరాల స్థలం కేటాయించి, హైబ్రీడ్ విత్తనాల పంపకం చేపట్టాలి.

పాలక పార్టీలునిజాయితీగా గౌడ్‌ల సమస్యలను గుర్తించి వారికి అందవలసిన అవకాశాలను అందించాలి. గౌడ్‌లపై అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధిని ప్రకటించాలి. లేకుంటే, రానున్న కాలంలో ఇతర వెనుకబడ్డ, అణచివేతకు గురవుతున్న సామాజిక శక్తులను కలుపుకొని గౌడ్‌లు రాజకీయ శక్తిగా ఉద్యమించవలసి ఉంటుంది.

గౌడ్‌కులం - వృత్తి

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు విభిన్నమైనవి ప్రపంచంలో ఏ దేశంలో లేని కులాలు - వృత్తులు మన దేశంలో ఉన్నాయి. ఈ సందర్భంగా వృత్తి గొప్పదా? కులం గొప్పదా? అంటే - రెండూ గొప్పవే! ఒక్క మాటలో వృత్తి స్వరూపం కులం. కులం మూలం వృత్తి. వృత్తి శరీరంలోని అవయవ సంపద అయితే కులం అస్తికలపై పేర్చబడిన శరీరం లాంటిది. ఈ మధ్యకాలంలో గ్లోబలైజేషన్ వల్ల అనేక వృత్తులు అంతరించిపోతున్నాయి. కొన్ని వృత్తులు మనుగడ కొనసాగిస్తున్నవి. అందులో ప్రధానమైనది గీతవృత్తి.

ఈ సందర్భంగా గ్లోబలైజేషన్ (ప్రపంచకీకరణ) వల్ల కులం ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. కులం యొక్క అస్తిత్వాన్ని ఎలాంటి శక్తులూ పెకిలించలేవు అనడానికి ఈ పరిణామం ఎంతో దృఢమైనది.

ప్రపంచకీకరణ వల్ల ఉత్పత్తి వృత్తి కులాలు కనుమరుగు అవుతుండగా... గీత వృత్తి దాని అస్తిత్వన్ని బలంగా నిలపెట్టుకుంది.

ఈ యొక్క పరిణామాల్ని లెక్కలద్వారా పరిశీలిస్తే వరంగల్ జిల్లా, జనగామ మండలం, పెంబర్తి గ్రామంలో 60 కుటుంబాలు ఉండే గీతవృత్తి చేసేవారు 40 మంది. ఉద్యోగాలు చేసేవారు పదిమంది. ఇతర పనులు చేసేవారు పదిచొప్పున తేలారు. ఈ పరిస్థితి సగటున వరంగల్ జిల్లా మొత్తం

ఉంటుంది. వృత్తి ఎక్కువగా ఉండే తెలంగాణ జిల్లాల్లో ఒక మెట్టు వృత్తిదే పైచేయిగా ఉంటుంది. గీతవృత్తిని వచ్చే ప్రభుత్వాలు ఆదరిస్తే గీతవృత్తి పరిస్థితి ఇంకా మెరుగుగా ఉంటుంది. ఈ విషయాన్ని ఇంత వివరంగా చెప్పడానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. వృత్తి సైజు తగ్గుతోంది. - కులం సైజు పెరుగుతోందని వాదన. వృత్తిదే పైచేయి - కులం సైజు చిన్నది అని గీతవృత్తి సంఘాల వాదన. అటు వృత్తి సంఘాల మధ్య - ఇటు కుల సంఘాల మధ్య ఈ విషయంలో సమన్వయం లేకపోవడం దీనికి కారణం. ప్రధానంగా ఇక్కడ చెప్పేది ఏమిటి అంటే - వృత్తి సైజు తగ్గింది అనగానే వృత్తిని మాని వేరే పనులు చేయడానికి కొన్ని లక్షల మంది గీతవృత్తిదారులకు పనులు లేవు. ఈ ప్రభుత్వాలు కూడా లక్షలమంది గీతవృత్తిదారులకు పని కల్పించవు. వృత్తిపై పూర్తిగా ఆధారపడి కొన్ని వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. శాస్త్రీయమైన ఈ యొక్క సమస్యకు పరిణామ క్రమమే దారిచూపిస్తుంది.

ఇక కులం విషయానికి వస్తే, గౌడకులం మిలిటెన్సీ కులం - రెడ్డి, వెలమ, కమ్మ, కాపు తర్వాత గౌడులదే ప్రధానమైన పాత్ర. గౌడుల ఆత్మ గౌరవాన్ని కాపాడిన వారిలో మొదటివారు తూళ్ళ దేవేందర్‌గౌడ్, కె.ఇ. కృష్ణమూర్తి, మధుగౌడ్, మొదలగువారు. దేవేందర్ గౌడ్, గౌడుల్లో రాజకీయ చైతన్యానికి నాంది పలికారు. పేరు చివరన గౌడు అనే పదాన్ని పెట్టుకోవడం ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది.

కె.ఇ. కృష్ణమూర్తి లాంటి నాయకులు కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ గౌడులను ఏకం చేయడానికి విశేషకృషి చేసారు. వర్తమాన రాజకీయాల్లో మధుగౌడ్ రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర వహిస్తూ గౌడుల సత్తా చాటుతూ, దూసుకుపోతున్నారు.

మన పూర్వ పెద్దలు. గౌతు లచ్చన్న గారు, రాజకీయాల్లో ఎంతో ఘనకీర్తి సంపాదించారు. మన వృద్ధ నేత, బొమ్మగాని దర్మబిక్షంగారు అదే కమ్యూనిస్టు పార్టీలో కాకుండా కాంగ్రెస్‌లో ఉంటే రాష్ట్రపతి అయ్యేవారు.

బి.జె.పి.లో ఉంటే ప్రధాని అయ్యేవారు. అతని రాజకీయ జీవితం అలాంటిది. వృత్తి గొప్పదా! - కులం గొప్పదా! అని కాకుండా పై విషయాలను రెంటిని సమన్వయం చేసి ముందుకు తీసుకుపోతే గౌడకులానికి - గీతవృత్తికి ఎంతో పుష్కలమైన భవిష్యత్తు ఉంటుంది. దీనికి మన పొరుగు రాష్ట్రం కేరళను తీసుకుంటే అక్కడి ప్రభుత్వంలో గౌడులు రాజకీయాల్లో, ముఖ్యమంత్రిగా ఉన్నారు. (అచ్యుత నందన్) గీతవృత్తి సైతం అక్కడ వర్ధిల్లుతోంది. ఇతర తాటి, ఈత, కొబ్బరి, కర్జూర ఉత్పత్తులను అక్కడి ప్రభుత్వాలు ఆదరిస్తున్నాయి. అందుకు అక్కడి గౌడు కులపెద్దల విశేష కృషి, ప్రధానంగా నారాయణ గురులాంటి సంఘసంస్కర్త, వయలార్ రవి, అచ్చుతానందన్ లాంటి ఎందరో కారణం. రాజకీయప్రముఖులు కులం అస్తిత్వాన్ని గౌరవాన్ని కాపాడుతున్నారు. రానున్న రోజుల్లో మన రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు రావడానికి కులం-వృత్తిని సమన్వయం చేసే నాయకత్వం రావాలి.

గౌడుల చైతన్యానికి మరోకోణం?

"ఒక గౌడు భార్య, రోజుకు మూడు సార్లు ముత్తయిదువ అవుతుంది!" అని సామెత. ప్రతి రోజు చెట్లు ఎక్కే క్రమంలో ఏ ప్రమాదం ఎప్పుడు వచ్చి మృత్యువు కబళిస్తుందో తెలియదు. చెట్లపైన తేనెటీగలు, తేళ్ళు, పాములు, గుర్రపు ఈగలు, గాలి, వాన, ఎండ మొదలగు అనేక సంఘటనలు గౌడులను వెంటాడుతుంటాయి. ఇన్ని సమస్యలతో గౌడు శారీరకంగా బలిష్టంగా మారుతాడు. గౌడులపైన కొన్ని యుగాల నుండి వృత్తిపైన, జీవన విధానంపైన, ఆర్థిక సామాజిక దాడులు జరుగుతూనే వస్తున్నాయి. వాటిని గౌడులు ఎదురుకుంటువస్తూ ఉన్నారు. (పూర్వం తాటి వనాలపైన రాక్షసులు విధ్వంసానికి పూనుకుంటే కాటమయ్య వనాల సంరక్షణ ఉద్యమానికి పూనుకొని రాక్షస సంహరణ చేసాడు. నైజాంల ఏలుబడిలో సర్వాయి పాపన్న

ప్రజావ్యతిరేక పాలకులైన నవాబులు, భూస్వాములు, దొరలు దాడి చేస్తే వారికి వ్యతిరేకంగా దళిత బహుజనులను ఏకంచేసి, రాజ్యాధికారమే మన సమస్యలన్నిటికీ మార్గం చూపుతుందని గోల్కొండను జయించాడు. కొన్ని వేల సంవత్సరాల చరిత్రలో గౌడులు, నాటి రాక్షసులతో, దొరలతో, నవాబులతో అనేక ఇబ్బందులు అనుభవించారు. ఎంతో సంఘర్షణకు గురయినారు. ఎంతో అణచివేతకు గురైనారు. ఈ అణచివేతే గౌడులను చైతన్యపరిచింది. అణిచివేతే గౌడులను పోరాడే విధంగా చేసింది. వత్తిడి నుండే మొక్కై, మహావృక్షంగా గౌడుల చైతన్యం పెరిగింది. అదే దారిలో పోరాట పటిమను పెంచింది.

రాజకీయాలు నేర్పిన కల్లు మండవ?

గౌడులకు, గౌడుకులానికి ఏ కులంలో లేని పోరాట పటిమ (మిలిటెన్సీ) గౌడుల సొంతం. ఈ చైతన్యం మరే కులం వారికి లేదు. దానికి కారణం, ప్రధానమైనది, గౌడుల వృత్తి నేపథ్యం ప్రమాదరకమైన గీతవృత్తిని ఎలాంటి ఆధారం లేకుండా ఆకాశమంత చెట్టును ఎక్కి కల్లుగీసి, గీసిన కల్లును అమ్మి, వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించడం ఎంతో శ్రమతో కూడుకున్న పని. ఇక్కడ గౌడుల శారీరక శ్రమతోపాటు గౌడు తన మానసిక శ్రమను ఉపయోగించి కల్లును అమ్మి కుటుంబాన్ని పోషించుకోవాలి. ఈ సందర్భంగా గౌడు ఎన్నో ఒడిదుడుకులను అనుభవిస్తాడు. ఎంతో శారీరక, మానసిక సంఘర్షణలకు గురి అవుతాడు. అనేక వాతావరణ మార్పుల వల్ల ఒక్కొక్క సారి కల్లు వివిధ రుచులకు మారుతూ ఉంటుంది. ఈ సందర్భంగా గౌడు దగ్గరికి కల్లు తాగడానికి వచ్చిన వివిధ వ్యక్తులు కల్లు గురించి అనేక రకాలుగా సూటిపోటి మాటలు అంటూ ఉంటారు. వారందరికి సమాధానం చెప్పాలి. వారి అభిప్రాయాలను గౌరవించుకుంటూ, తన జీవన మనుగడ

కొనసాగించాలి. ఇదే సందర్భంలో అనేక విషయాలపైన చర్చలు కొనసాగడం జరుగుతుంది. ప్రధానంగా కల్లు చెట్టునుండి తీసిన తరువాత కల్లు అమ్మే ప్రాంతాన్ని మండువ అంటారు. గ్రామాల్లో రచ్చబండ తర్వాత అంతటి స్థానం ఈ మండువకే దక్కుతుంది. ఇక్కడికి అన్ని కులాలవారు, జాతులవారు వచ్చి కల్లు తాగుతూ ఉంటారు. గ్రామంలో జరిగిన అనేక విషయాలను ఈ సందర్భంగా ఈ మండువ దగ్గర ముచ్చటించడంతో ఉదయం నుండి రాత్రి వరకు వృత్తిలో నిమగ్నమైన గౌడుకి గ్రామంలో జరిగే అన్ని విషయాలు తెలుస్తాయి. అనేక విషయాలపైన గౌడు ఈ విధంగా కేంద్ర బిందువుగా మారుతాడు. గ్రామంలో ఉండే అన్ని పరిస్థితులమీద అవగాహన పెగడం, అనేక విషయాలను అవగాహన చేసుకునే శక్తి గౌడులకు తెలిసిపోతుంది. అన్ని కులాలవారు పంచాయితీలను గౌడులకు చెప్పడం. వారికి చేదోడు వాదోడుగా ఉండటం, మంచి చెడ్డలను గుర్తించి అనేక విషయాలపైన గౌడుకు ఈ విధంగా పట్టు ఏర్పడుతుంది. దానికి ఉదాహరణ వృత్తి ఎక్కువగా ఉన్న నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయితీలో గౌడులదే పైచేయి. అంటే వృత్తి నేపధ్యం గౌడులను రాజకీయ చైతన్యంవైపు ప్రయాణించేలా చేసింది. గౌడులను గ్రామాల్లో ఎగువ తరగతి కులాలకు (రెడ్డి, వెలమ, కమ్మ) బిసి కులాలు (యాదవ, రజక, కుమ్మరి, మాదిగ, మాల, మంగలి, వడ్డర, విశ్వకర్మ, పద్మశాలి) మొదలగు కులాలకు గౌడు కేంద్ర బిందువుగా ఉంటాడు. అన్ని కులాల స్వభావ - స్వరూపాలు ఆయాకులాలకు ఆయువు పట్టు. ఆలోచన విధానాలను గౌడు గమనించగలడు. అందుకే గౌడులు రాజకీయంగా రాణించగలుగుతున్నారు.

గౌడుల నాయకత్వ లక్షణాలు!

గౌడులు రాజకీయంగా ఎదిగిన తీరు, ఇతర ఏ కులంలో జరగలేదు. స్వాతంత్ర్యం అనంతరం గౌడుకులం ఏదైనా పార్టీ పెట్టి ఉంటే రాజకీయాల్లో మొదటి పాలకులుగా ఉండేవారు. అది ఆనాడు జరుగక పోవడమే గౌడుల వెనుకబాటుకు కారణం. అంటే సుమారు యాభై సంవత్సరాలు అధికారం గౌడుల చేతుల్లోకి రాకుండా పోయింది. మరి ప్రస్తుతం గౌడుల చేతుల్లోకి అధికారం వచ్చిందా? అంటే... అలాంటి పరిస్థితులు ఈ రోజు గౌడు కులానికి సంపూర్ణంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితులు అవకాశాలూ, అన్నీ నిండుతనంగా ఉన్నాయి. ఏ ప్రాంతంలో చూసినా (కోస్తాంధ్రా, తెలంగాణ, రాయలసీమ) గౌడులు రాజకీయంగా ఆర్థికంగా సంపూర్ణంగా శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారు. ప్రధానంగా తెలంగాణ జిల్లాల్లో పుష్కలమైన నాయకత్వం ఎదిగివస్తున్నారు. ఇతర కులాలను కలుపుకుపోయే నాయకులు. ఇతర కులాలు సైతం గౌడుల నాయకత్వాన్ని బలపరిచే లక్షణాలు ఎన్నో ఉన్నాయి. అందుకు ప్రధాన కారణాలు గౌడుల రాజకీయ చైతన్యం కలిగివున్నారు. అటు రెడ్లు, వెలమ, కమ్మ, కాపు - ఇటు యాదవ, పద్మశాలి, కమ్మరి, కుమ్మరి, మాదిగ కులాలలకు ఒక కేంద్ర బిందువుగా ఉండి ఎంతో రాజకీయ చైతన్యాన్ని గౌడులు కనబరుస్తున్నారు. చరిత్ర పరిణామాలు చూసిన, గౌడులు ఎంతో చైతన్యంతో రాజ్యాలను ఏలినారు. అందుకు సర్వాయి పాపన్న లాంటి వీరులు దళిత బహుజనులను ఏకంచేసి గోల్కొండను జయించడం. 30వేల సైన్యాన్ని ఏకంచేసి, తెలంగాణను పరిపాలించిన గొప్పవాడు మనవాడు కావడం. ఈ మధ్య కాలంలో ఎదిగివచ్చిన దేవేందర్ గౌడ్, కృష్ణమూర్తి, మధుగౌడు లాంటివారి నాయకత్వాన్ని ప్రజలు గౌరవిస్తున్నారు. వారి బాటలో, మాటలో లక్షలాది మంది నడుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం గౌడులే కేంద్ర బిందువుగా ఉండి రాజకీయాల్లో సర్పంచ్‌లు, యం.పి.టి.సి.లుగా, జడ్.పి.టి.సి.లుగా ఉన్నారు. ఈ వాతావరణం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో

స్పష్టంగా కనబడుతోంది. రానున్న రోజుల్లో గౌడులు ఏకమైతే ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని ముందుకు వెళితే గౌడులు రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారడం పెద్ద కష్టమైన పనికాదు.

బహుజనుల రాజ్యాధికారం సాధించవచ్చు!

"కాడితే గోల్కొండను కొట్టాలి" అని శపథం చేసిన సామాన్యుడు కార్యరూపంలో నిజం చేసిన దళిత బహుజనుల రాజ్యాధికార సిద్ధాంతకర్త - దళిత బహుజనుల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న పుట్టిన గౌడుకులం...

"కల్లుగీసే పులిబిడ్డలే మేల్కొంటే - ఢిల్లీలోని గద్దె కల్లోలమౌనురా" అన్న గౌడ రచయిత అంబాల మల్లగౌడ్ మాటల్లోని మర్మం...

గౌడుల ఆత్మ గౌరవాన్ని నేటి ఆధునిక సమాజంలో ముందుకు తీసుకు వెళుతున్న శ్రీ టి. దేవేందర్ గౌడ్, మధు యాస్కి గౌడ్, కె.ఇ. కృష్ణమూర్తి మొదలగు గౌడ ప్రముఖులు; ఉవ్వెత్తున ఎగిసి వస్తున్న వేలాది గౌడనాయకులు; ఇవన్నీ ఒక భాగమైతే, నాటి నుండి నేటి వరకు కొన్ని ఉత్పత్తి కులాలకు, కొన్ని సేవా కులాలు, గౌడులకు మొదటి నుండి భావసారుప్యం, పరస్పరం చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. ఇందులో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ కాకుండా వారి వారి కులం, వృత్తి ప్రయోజనాల రీత్యా కొన్ని వేల సంవత్సరాల నుండి వీరి వృత్తి సంబంధాలు కుల సంబంధాలు కొనసాగుతున్నవి. ప్రధానంగా కొన్ని వృత్తి కులాలకు అవినాభావ సంబంధం ఉంటుంది. అందులో ప్రధానమైన కులాలు కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మాదిగ, మంగలి, యాదవ, వడ్డెర. కుమ్మరి కులం వారు గౌడులకు తాటి కుండలు, లోట్లు, పటువలు, బిగ్గులు గాగులు చేసి వృత్తికి కుడి భుజంగా ఉంటారు. కుమ్మరులకు భావసారుప్యమైన సంబంధం మొదటి నుండి కొనసాతున్నది.

కమ్మరి కులం - వారు ఎంతో పదునైన పనిముట్లను, మారుకత్తి, గీతకత్తి, మున్తాదు వంకు, మున్తాదు చక్రం లాంటి వస్తువులు తయారుచేసి

గౌడులకు సమకూరుస్తారు. సున్నితమైన ఈ పరికరాలు, గౌడులు నిత్యం వీరితో సంబంధాలు కలిగి ఉండటంతో వీరి మధ్య చాలా దగ్గరి వృత్తి పరమైన సంబంధాలు కొనసాగుతాయి.

మాదిగ కులం - గ్రామంలో మాదిగలు, మున్తాదును, జంతు చర్మంతో చేసి గౌడులకు సహకరిస్తారు.

వడ్రంగి కులం - వారు వృత్తికి సంబంధించిన పిల్లబద్ద (కత్తివాడే కర్ర) కావడి కర్ర, గానుగులు మొదలగునవి తయారు చేస్తారు. క్రింది కులాలైన చాకలి, మంగలి, వడ్డెర, కుర్మ, యాదవ, బెస్త, మొదలగు బి.సి. కులాలతో గౌడులకు చాలా భావసారుప్యమైన సంబంధాలు ఉంటాయి.

ఈ విధమైన ప్రత్యేకమైన వృత్తి సంబంధాలు గానీ, కుల సంబంధాలు గానీ మరి ఏ కులానికి లేవు. పాపన్న లాంటి యోధులు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడంలో తాను ఎన్నుకున్న మార్గం కూడా క్రింది కులాలలోని యాదవ, చాకలి, మంగలి, కుమ్మరి, మాదిగ, మాల, దూదేకుల కులాలనే. కావున గౌడులు క్రింది కులాలలోని జనులతో భావసారుప్యమైన కులాలని కలుపుకొని ముందుకు వెళితే రాజ్యాధికారం గౌడులకు పెద్ద పీఠం వేస్తుంది.

పేరు చివరన గౌడు సంప్రదాయం కావాలి

రాష్ట్రంలో కోటి జనాభా కలిగిన గౌడ సోదరులు, తమ పేరు చివరన గౌడునని చెప్పుకోవడం సంప్రదాయం కావాలి. ప్రస్తుతం వస్తున్న రాజకీయ, సామాజిక ఆర్థిక, విద్యాపరమైన పరిణామాల్లో ఈ సంప్రదాయం ఎంతో అవసరం. ఎన్నో సందర్భాలను గమనించినపుడు ఈ అవసరం తప్పని సరి అని భావించాల్సి వస్తుంది. ప్రధానంగా కొన్ని అభివృద్ధి పథంలో ఉన్న అగ్రకులాలు తమ పేరు చివరన రెడ్డి, నాయుడు చౌదరి, రావు

అని పెట్టుకొని వారి యొక్క కులాన్ని చెప్పకుండానే పేరు చివరన వచ్చే విధంగా జాగ్రత్త పడుతున్నారు. దానితో వారు రాజకీయంగా, ఆర్థికంగా, విద్య ఉద్యోగ సంబంధిత విషయాలతో పాటు ఇతర సామాజిక కులాల్లో వారి జనాభా ఎక్కువగా ఉన్నట్లు సమాజంలో చలామని అవుతున్నారు. అనేక సందర్భాల్లో వారి కులం పలుకుబడి చలామవి అవుతూ వస్తుంది. ఈ విధమైన అనేక విషయాలు, కమ్యూనిస్టు పార్టీల్లోను, ఇతర పార్టీల్లోను స్పష్టంగా కనిపిస్తాయి. ఈ సందర్భంగా కొన్ని పేర్లను పరిశీలిస్తే నారాయణరెడ్డి, మల్లారెడ్డి, రాజరెడ్డి, యాదవరెడ్డి, సుధాకర్‌రెడ్డి అని పేరులో కలిసిపోయే విధంగా కమ్యూనిస్టులు నామాలు పెట్టుకోవడం అరుదుగా జరుగుతుంది. అదే గౌడకులానికి చెందినవారు. వెంకటయ్య, మల్లయ్య, శంకరయ్య, రామయ్య, రమణ అని పెట్టుకోవడం వల్ల ఐడెంటిటి లేకుండా పోతుంది. దానితో అనేక సందర్భాల్లో ఈ విధమైన విషయాలపైన చర్చ జరిగింది. ఎందుకో మరి. మన గౌడులు పేరు చివరన గౌడు పెట్టుకోవడానికి ఏదో పోతోందిలా బాధపడుతూ ఉంటారు. దాని నుండి బయటపడాలి. గౌడులు చాలా పాజిటివ్‌గా కొన్ని విషయాలు గమనించాలి. ఈ రోజు ప్రతి రంగంలో గౌడులు ఎంతో ముందు ఉన్నారు. రాజకీయాల్లో ఉద్యోగాల్లో వ్యాపారంలో, విద్యాలయాల్లో, ఆర్థికంగా, బలమైన శక్తిగా గౌడులు ఎదిగి ఉన్నారు. ఈ విధమైన పరిణామం గౌడుల్లో ఐక్యతను, రాజకీయ శక్తిని, సామాజిక మార్పును తీసుకు వస్తుంది. రానున్న రోజుల్లో ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కుల రాజకీయాలు బలమైన శక్తిగా మారుతున్న క్రమంలో గౌడులు తమ పేరు చివరన గౌడును సంప్రదాయంగా గుర్తించాలి.

గౌడుల సంస్కృతిని సమాజానికి తెలుపుదాం!

ప్రపంచంలో అనేక దేశాలకు, జాతులకు, తెగలకు ప్రాంతాల మధ్య భిన్నమైన సంస్కృతులు ఉన్నాయి. అలాగే కులవ్యవస్థ కలిగిన మనదేశంలో ఒక్కో కులానికి, ఒక కులపురాణం - కుల చరిత్ర - ఉన్నాయి. ఈ సందర్భంలో గౌడుల చరిత్ర ఎంతో చారిత్రాత్మకమైనది గౌడుల సాంస్కృతిక పండుగల్లో, కాటమయ్య పండుగ, ఎల్లమ్మ పండుగ ప్రధానమైనవి. దానితో పాటు మరికొన్ని పండుగలు జరుపుకోవలసిన అవసరం ఉంది. అందులో ప్రధానమైనవి. మండువ పండుగలు (కల్లు పండుగ) సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాలు జరుపుకోవలసిన అవసరం ఆధునిక సమాజంలో అత్యవసరమైనవి.

కాటమయ్య పండుగ :- గౌడవృత్తిపైన గౌడులపైన, యుగాల నుండి అణచివేత దోపిడి, ఏదో ఒక రూపంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. గౌడులపై అణచివేత పూర్వం కాలంలో రాక్షసుల రూపంలో ఆధునిక యుగంలో పాలకుల రూపంలో జరుపుతున్నారు. అయితే పూర్వము త్రేతాయుగంలో రాక్షసులు గౌడులపైన వనాలపైన దాడులు చేసి తాటి చెట్లను నరికి వేయడం, తాటి, ఈత చెట్ల విధ్వంసం చేయడం గౌడులను సంహరించడం జరుగుతుండేది. దాన్ని ఎదిరించడానికి గౌడులు ఎన్నో ప్రయత్నాలు చేసిన లాభం లేని సందర్భంలో గౌడుల సంరక్షనార్థం ముందుకు వచ్చిన విప్లవవీరుడు కాటమయ్యగౌడు. అతను గౌడుల సంరక్షనార్థం సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని రాక్షసులపైన యుద్ధాన్ని ప్రకటించి విజయాన్ని సాధిస్తాడు. కాటమయ్య వారసత్వం నాయకత్వాన గౌడులు రాక్షసుల నుండి రక్షించబడతారు. ఆ యొక్క వీరుని మరణానంతరం గౌడులు కాటమయ్య జ్ఞాపకార్థం కాటమయ్య పండుగ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. అనాటి కాలంలో మన జాతి

సంరక్షణకు పాటుపడిన మహనీయ వీరున్ని గౌరవించడం మన బాధ్యత. ప్రస్తుతం గీత వృత్తి చేస్తున్న వారు గీత వృత్తిలో లేని ఇతర వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, విద్యావంతులు, మేధావులు, ప్రతి గ్రామంలో కాటమయ్య గుడి నిర్మించి కాటమయ్య పండుగ ప్రతి సంవత్సరం చేయవలసిన అవసరం ఉంది. (తమ పూర్వీకుల ఆత్మలు స్వర్గానికి పోవాలని భగీరధుడు చేసిన ప్రయత్నాన్ని.భగీరధుడు ఎలా భర్తి చేసాడో)

చరిత్రలో మనం జరుపుకునే అనేక పండుగలు అన్ని అలాంటివే. అందులో దసర, దీపావళి, హోళీ, సమ్మక్క, సారమ్మ సీతారాముల వారి కళ్యాణం, ఈ పండుగల అన్నింటి వెనుక కాటమయ్య లాంటి వీరుల చరిత్ర ఉంటుంది. ఈ పండుగల అన్నింటిని మనం ఎంతో గొప్పగ జరుపుకుంటున్నాం, అలాగే కాటమయ్య పండుగ జరుపుకుంటే మన సంస్కృతిని, జాతి వీరులను గౌరవించుకున్నవాళ్లం అవుతాం.

ఆధునిక సమాజంలో కులం అవసరం ఎంతవరకు?

కాలం మారుతుంది. వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చినవి. అయితే ఈ సందర్భంలో మనుషుల మధ్య అసమానతల్లో మాత్రం మార్పులేదు. దీనికి ప్రధాన కారణం కులం. కులం అవసరం భారతదేశంలో ఎంతవరకు అవసరం. భారతదేశంలో కుల నిర్మూలన వల్ల ఎవరికి లాభం. మొదలగు ప్రశ్నలు ముందుకు వస్తాయి. ఇక్కడ కులం అవసరం ప్రధానంగా నూటికి ఎనభైశాతం ఉన్న బహుజనులకు అవసరం. ఎందుకంటే ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం వరకు వీరు పీడితులుగా ఉన్నారు. కొన్ని వేల సంవత్సరాలుగా అంటరానివారిగా, బానిసలుగా,

పనిమనుషులుగా బ్రతికినవారు. ఎన్నో అవమానాలు భరించారు. ప్రశ్నించే శక్తి ఉన్న, పలుకలేని వాన పాములుగా ఉన్నారు. నాటి నుండి నేటి వరకు అధికారం కొందరి చేతుల్లోనే మారుతూ వస్తుంది. ఈ సమయంలో ఆధునిక పద్ధతుల్లో మళ్ళీ నూటికి ఎనభైశాతం ఉన్న ప్రజలకు అధికారం అందకుండా ఉండడానికి కొన్ని అగ్రకులాలు కొన్ని ముసుగులు ధరించి సోషలిస్టు విప్లవం, అంటూ, కుల రహిత సమాజం అంటూ మాట్లాడుతున్నాయి. కులం అవసరం ఈ రోజు అభివృద్ధి చెందుతున్న బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఎంతైనా ఉంది. భారతరాజ్యాంగంలో ఉన్న అనేక చట్టాలను రిజర్వేషన్స్ ఉపయోగించు కుంటున్న ఈ కులాలు, కులాన్ని కాపాడుకుంటే రానున్న రోజుల్లో అధికారం మన చేతుల్లోకే వస్తుంది. అప్పటి వరకు ఎక్కడ తొంగి చూడొద్దు.

గౌడులు కమ్మకులాన్ని ఆదర్శంగా తీసుకుని రెడ్లతో పోటిపడాలి!

రాష్ట్రజనాభాలో ఈ అరవై సంవత్సరాల కాలంలో మూడు నాలుగు కులాలే పాలకులుగా మారుతున్నారు. ప్రధానంగా ఈ రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే రెండు కులాలు, రెడ్లు, కమ్మలు. రెడ్లు తెలుగు రాష్ట్రం మొత్తం అంతట ఉన్నారు. వీరి ఉనికి కూడా అన్ని ప్రాంతాల్లో కనబడుతుంది. అదే కమ్మకులం కోస్తా, ఆంధ్రా, రాయలసీమ వరకే పరిమితం ఇలాంటి రెండు కులాలు ఈ రాష్ట్రాన్ని ఎలా పాలిస్తున్నాయి? వాళ్ల దగ్గర ఉన్న మంత్రదండం ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అందుకు ప్రధాన కారణం కుల చైతన్యం. ఈ రెండు కులాల్లో ఉండడం కారణంగానే అధికారాన్ని ఈ 60 సంవత్సరాల నుండి అనుభవిస్తున్నారు. ఈ చైతన్యాన్ని పెంపొందించు కోవలసిన అవసరం ఇక్కడ గౌడులకు ఎంతైనా ఉంది. ఒక ప్రాంతానికి పరిమతమైన కమ్మలు, రెడ్ల యొక్క అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి 25 సంవత్సరాల క్రితం నందమూరి తారక రామారావుని తెర ముందుకు తీసుకువచ్చి అధికారాన్ని రెడ్ల నుండి హస్తగతం చేసుకున్నారు. ఇందులో

ప్రదానంగా ఎన్.టి.ఆర్. బి.సి.లకు ప్రాధానమైన అవకాశాలు ఇచ్చారు. గౌడుల చైతన్యాన్ని పెంచిన రామారావు సముచితమైన స్థానాన్ని గౌడులకు అందించాడు. ఇక్కడ కులం యొక్క ప్రధాన్యత ఎంతో ఉంది. మన నిచ్చన మెట్ల వ్యవస్థలో కులాన్ని బట్టే గౌరవం మనుషులకు ఉంటుంది. ఇపుడు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏ యొక్క కుల ప్రయోజనం ఆ కులాలు కాపాడుకుంటున్నాయి. ఏ కులం అధికారంలోకి వస్తే, ఆ కులం యొక్క ప్రయోజనాలను అవి కాపాడుకుంటున్నాయి. ఈ సందర్భంలో గౌడులు తమ కుల ప్రయోజనాలను కాపాడుట కొరకు కమ్మల రాజకీయ చైతన్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. రాజకీయ చైతన్యం పుష్కలంగా ఉన్న రెడ్లతో పోటీ పడాలి.

మన కులవీరుడు సర్దార్ పాపన్న

క్రీ.శ. 1650 సంవత్సర కాలంలో రాజరిక వ్యవస్థ వున్న రోజులు. గ్రామాల్లో భూస్వాములు, పెత్తందారులు చెప్పిందే శాసనం, వ్యవసాయ పన్నులతో వృత్తిపన్నులు వసూలు చేస్తూ, చెల్లించని వారిని అనేక రకాలుగా శిక్షించేవారు. సర్వాయి పాపన్న పేద కల్లుగీత కుటుంబంలో జన్మించారు. కల్లుగీతవృత్తి చేస్తూ జీవించేవాడు. ఆనాటి ఆర్థిక వ్యవస్థలో కల్లు ప్రధాన పాత్ర పోషించేది. కల్లుగీత మీద వచ్చే ఆదాయంతోనే రెవెన్యూ ఆదారపడి వుండేది. మిగతాపంటలపై వేసే పన్నుల చెల్లింపుకన్నా కల్లుమీద పన్నులు ఎక్కువగా వుండేవి. దీనితో గీత కార్మికులపై స్థానిక పాలకుల వేధింపులు అధికంగా వుండేవి. పాపన్న వీటినిసహించే వాడు కాదు. వీలైనంతవరకు ఎదురించే వాడు. ప్రాణాలకు తెగించి వృత్తిచేస్తే వచ్చే ఆదాయాన్ని ఎక్కువ భాగం పన్నుల రూపంలో చెల్లించాల్సి రావడం పాపన్నను ఆలోచింప చేసింది. దీనిపై అనేకమార్లు తన మిత్రులతో రోజుల తరబడి చర్చించేవాడు. ఈ

కారణంగానే కల్లుగీతవృత్తి నుండి రాజ్యాధికారం దోపిడీ వైపు పాపన్న దృష్టి మళ్ళింది. పాపన్న తిరుగుబాటు, ఆలోచనలు ఇతర సామాజిక తరగతులను కూడా ఆకర్షించాయి. అసంతృప్తితో వున్న ఆయా వర్గాల వారిని పాపన్న చేరదీశాడు. తన ఆలోచనలను తెలియజేశాడు. పాపన్న ఆలోచనలు మాటలు వారిని ప్రభావితం చేశాయి. దానితో పాపన్న మొదట వరంగల్ జిల్లా కిలాషాపురంలో తన సైన్యాన్ని ఏర్పాటుచేసుకున్నాడు. వీరిలో ఎక్కువమంది అణగారిన సామాజిక వర్గాలవారే. పాపన్న తొలుత స్థానిక పెత్తందారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించాడు. పెత్తందారుల నిరంకుశత్వం ఆనాటి పరిస్థితులు పాపన్నకు ప్రజల నుండి నైతికంగా మద్ధతు లభించింది. పాపన్న సైన్యం రోజురోజుకు పెరుగుతోంది. పాపన్న ప్రవర్తిస్తున్న తీరు తల్లి సర్వాయమ్మకు ఆందోళన కలిగించింది. ఎలాగైనా కొడుకును సక్రమ మార్గంలో పెట్టాలని అనేక ప్రయత్నాలు చేసింది. పని చేసుకుంటూ బ్రతికేవాళ్ళం! మనకు గొడవలు వద్దు బిడ్డా! అంటూ ఎన్నో రకాలుగా నచ్చచెప్పేది. పాపన్నమాత్రం తల్లి మాటలను సున్నితంగా తిరస్కరించేవాడు. మన తాత ముత్తాతల నుండి కల్లుగీస్తే మన బతుకులు ఏమి మారాయి? కష్టాలు, కన్నీళ్లు తప్ప! అంటూ తల్లిని సముదాయించేవాడు. పాపన్న మనస్తత్వం తెలుసుకున్న తల్లి సర్వమ్మ పరోక్షంగా కొడుక్కి మద్దతు ఇచ్చింది. పాపన్న సైన్యం పెంచుకోవడానికి తను కూడబెట్టిన ధనాన్ని, బంగారాన్ని పాపన్నకు యిచ్చి పాపన్న పక్షాన నిలబడింది. తల్లి దీవెనతో ఉత్తేజవంతుడైన పాపన్న ఇక వెనుతిరిగి చూడలేదు. మొదటగా గ్రామాల్లో వృత్తిపన్నులు రద్దు చేయాలని ప్రజలు ఎవ్వరూ కట్టకూడదని పిలుపుఇచ్చాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్న ప్రజలు పాపన్న పిలుపుతో స్పందించి కదిలారు. పాపన్న సైన్యం రోజురోజుకు పెరుగుతుంది. పాపన్న సైన్యం తిరుగుబాటు చేసి చుట్టు ప్రక్కల సామంతులను జయించింది. కిలాషాపురం కేంద్రంగా చేసుకుని పాపన్న అక్కడ కోటను నిర్మించుకొని అనేక ప్రాంతాలను జయించాడు.

పాపన్న చేసే తిరుగుబాట్లు స్థానికంగా వుండే జమిందారులు, పెత్తందారులు, ఆస్థానదీశులకు గుబులు పుట్టించాయి. దీనితో పాపన్నను ఎలాగైనా మట్టుబెట్టాలని పెత్తందారులు కుట్రలు పన్నారు. గోలుకొండ నవాబుకు పాపన్న ఆగడాలను తెలియజేశాడు. పాపన్నను పట్టించిన వారికి తగిన పారితోషికం ఉంటుంది అని గోలుకొండ నవాబు ప్రకటించాడు. ఇక పాపన్నను చంపడానికి అనేక ప్రయత్నాలు ప్రారంభమయినాయి. కాని పాపన్న రాజ్యం రోజురోజుకు పెరుగుతున్నది. పాపన్న సైన్యాలు తెలంగాణా జిల్లాల్లో అనేక ప్రాంతాలకు విస్తరించి ముప్పైవేల వరకు పెరిగింది. వీరందరికీ తగిన ఆయుధ సంపద, యుద్ధ దుస్తులు, అశ్వాలు, ఏనుగులు.

గౌడ్‌ల నాయకత్వాన బిసిలకు రాజ్యాధికారం?

మన రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు బలమైన సిద్ధాంతం లేకపోవడం పెద్ద లోపంగా ఉంది. వెనుకబడిన బి.సి. కులాలు ఇంకా వెనుకబడి పోతున్నాయి. తాత్కాలిక సమస్యలపైనే ఉద్యమాలు నడిపించడం లోపంగా ఉంది. సామాజిక ఉద్యమాలకు బలమైన సిద్ధాంతం అవసరం. అందుకు అనేక ఉద్యమాలు ఉదా॥ మనదేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న అనేక ప్రజా ఉద్యమాలకు బలమైన సిద్ధాంతం, సిద్ధాంత కర్తలు, కులం ప్రధాన పాత్ర పోషిస్తున్నది. అందులో వామపక్ష ఉద్యమాలకు "మార్క్స్" సిద్ధాంతం, కమ్మ, బ్రాహ్మణ, రెడ్డి కులాలు నిర్ణయాత్మకంగా మారి దీర్ఘకాలికమైన ప్రజాసమస్యలపైన పోరాటం చేయడానికి దోహదపడుతున్నాయి. సుదీర్ఘకాలంగా వారు సిద్ధాంత బలంతో ప్రయాణిస్తున్నారు. ఇందులో వారి వారి కులాల అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఇతర ప్రజా బహుళ ఉద్యమాలను సోషలిస్టు విప్లవం ఆశ చూపి అనేక ఉద్యమాలను చేపడుతూ నిర్ణయాత్మకశక్తిగా మారుతున్నారు. కొన్ని కులాలు మాత్రమే ఇందులో

ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. హిందుత్వ సిద్ధాంతంతో సంఘపరివార్ లాంటి శక్తులు మనదేశంలో ఒక మతం ఒక దేవుడు అని మెజార్టి ప్రజల మనోభావాలను సిద్ధాంతంగా మలుచుకొని మనుధర్మాన్ని కాపాడుకొంటు, బ్రాహ్మనికల్ కులాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నాయి. స్వాతంత్ర్యం అనంతరం గాంధి, నెహ్రూ కుటుంబాలు ఈ దేశాన్ని పాలించాయి. దళితులు, గిరిజనులు వేల సంవత్సరాలుగా అణచివేయబడిన సమయంలో రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సిద్ధాంతంతో దళిత గిరిజనుల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. అంబేద్కర్ సిద్ధాంతం యస్.సి. యస్.టి. కులాల్లో అభివృద్ధి, రిజర్వేషన్స్ ద్వారా ఇతర సామాజిక చట్టాల ద్వారా వారికి మేలు జరిగింది. ఎన్నో విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో దళిత గిరిజనులు రాణించారు. అంబేద్కర్ కలలుగన్నసమాజం 60 సం॥ కాలంలో పెను మార్పులు తీసుకువచ్చింది. కొన్ని రాష్ట్రాలలో దళితులు, గిరిజనులు అధికారాన్ని పొందగలిగారు. ఇక్కడ ఎటుతేల్చుకోలేని స్థితిలో ఒక్క బి.సి. కులాలు మాత్రమే ఉన్నాయి. ప్రత్యేకించి ఆంధ్రరాష్ట్రంలో స్పష్టంగా ఈ పరిస్థితి కన్పిస్తుంది. అందుకు బలమైన కారణం, రాజకీయ సిద్ధాంతం లేకపోవడం, ఒకవేల ఉన్నా అలాంటి సిద్ధాంతాలను ఆచరణచేసి, ప్రజల్లోకి తీసుకు వెళ్ళకపోవడం బలమైన కారణం, అదే దక్షిణాది రాష్ట్రాలలో బి.సి.ల ఆధిపత్యం కన్పిస్తున్నది. అందుకు కారణం అక్కడ 60 సం॥రాల క్రితమే బలమైన సామాజిక ఉద్యమాలు నిర్మించబడ్డాయి. దానికో సిద్ధాంతం ఉంది. బి.సి.లోని బలమైన కులాల, ఆధిపత్యం. స్పష్టంగా కన్పిస్తుంది. మన రాష్ట్రంలో ప్రారంభమైన అనేక సామాజిక ఉద్యమాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల్లో 60 సం॥రాల క్రితమే నిర్మించారు. అందులో ప్రధానమైన సామాజిక ఉద్యమకారులు, నారాయణగురు జ్యోతిరావుపూలే, పెరియార్, కామరాజునాడర్ వంటివారు వెనుకబడిన కులాల్లో సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చి ఎంతో దోహదపడ్డారు. ఉత్తరాదిన బలమైన బి.సి. నాయకులుగా ఎదిగిన ములాయంసింగ్, లాలుప్రసాద్ లాంటి వారు అక్కడ బలమైన

శక్తిగా ఎదిగి రాజ్యాధికారాన్ని అధిష్టించారు. మనరాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు సిద్ధాంతం అవసరం. రాష్ట్రంలో సగం జనులు కలిగిన 94 బిసి కులాలు ఎంతో వెనుకబడినారు. చట్టసభల్లో చాలా కులాలకు స్థానంలేదు. వెనుకబాటుతనం, పేదరికం వెంటాడుతున్నాయి. ప్రధానంగా గ్రామీణ చేతి వృత్తులు దెబ్బతిన్నాయి. ఉన్న వృత్తులకు భద్రత లేదు. సంక్షేమ రంగం గురించి ఆలోచించిన ప్రభుత్వాలు లేవు. ఇలాంటి సమయంలో ఎన్ని ఉద్యమాలు చేసి ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా లాభంలేదు. అందుకే రాజ్యాధికారమే సరైన మార్గం, పాలకులుగా మనం మారితే, మనవారి సమస్యలు తెలుస్తాయి. వడ్డించే వాడు మన వాడైతే మన ఆకలి తీరుతుంది. అందుకు కొత్త సిద్ధాంతం కావాలి. అదే దళిత బహుజన సిద్ధాంతం. ఈ రాష్ట్రంలో 400 సం॥రాల క్రితమే దోపిడీకి అగ్రవర్ణ, నవాబులకు వ్యతిరేకంగా దళిత బహుజన సైన్యంతో రాజ్యాధికారం కోసం గోల్కొండను జయించిన సర్వాయి పాపన్న గౌడ్ సిద్ధాంతం. ఈ రాష్ట్రంలో బి.సి.ల నాయకత్వాన, రాజ్యాధికారాన్ని సాధించడానికి మార్గం చూపుతుంది. అదే సిద్ధాంతం ఈ రాష్ట్రంలోని బి.సి.ల ఉద్యమాలకు సరైన మార్గం.

కొత్తతరం నాయకత్వానికి ప్రోత్సాహం ఏది?

"వడ్డించేవాడు మనవారైతే ఓ ముక్క ఎక్కువపడుతుంది!" అనే బంతి సామెతను కేంద్రీకృతస్థానంలో ఉన్న ప్రతీ రాజకీయ గౌడ్‌నాయకుడు గుర్తించవలసిన అవసరం ఉంది. ఒక రెడ్డినాయకుడు, పదిమంది రెడ్డి నాయకులను, ఒక కమ్మ, కాపు, వెలమ నాయకులు వారి వారి కుల కొత్తతరపు నాయకులను తయారుచేయడం జరుగుతుంది. వారిలో ఉన్న చైన్ సిస్టం మన గౌడుల్లో లేకపోవడం చూస్తుంటాం. ఏ అగ్రకులానికీ తీసిపోని రాజకీయ చైతన్యం మన గౌడులకు ఉంది. ఎన్నో వృత్తి ఉద్యమాల ద్వారా ఎంతో

నాయకత్వం ఎదిగివచ్చింది. ఎంతో చైతన్యం కలిగిన గౌడ విద్యార్థులు, యువజనులు ఉన్నారు. వారిని గుర్తించి వారిని ఆయా పార్టీల్లో ఉన్న గౌడ ప్రముఖులు ఎందుకు ఉపయోగించుకోవడం లేదో ఇప్పటి వరకు తెలియదు. కొత్తతరపు నాయకత్వానికి సెమినార్లు, రాజకీయ శిక్షణా తరగతులు, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడం లాంటివి చేయడం కరువైంది. జనాభా రీత్యా కోటి జనం కలిగిన మనం చట్టసభల్లో మన ప్రాతినిధ్యం తక్కువగా ఉండడానికి కారణం, ఎదిగిఉన్న ప్రముఖులు కొత్తతరపు నాయకత్వాన్ని ప్రోత్సహించకపోవడమే. అనేక పార్టీల్లో ఉన్న కొన్ని అగ్రకులాలు, వారి కుల ప్రయోజనాలకు నష్టంవాటిల్లితే వెంటనే లాబిగా మారుతుంటారు. వారివారి కుల ప్రయోజనాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంటారు. కొన్ని తరాల నుండి ఉన్న వృత్తి నేపద్యం, సామాజిక నేపద్యం గౌడుల్లో కలుపుగోలుతనం, ఐకమత్యం లేకుండా చేసినవి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కులం అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే ఇతర సామాజిక, తోటి కులాలను కలుపుకుపోవలసిన అవసరం ఉంది. పాతతరం కేంద్రీకృత నాయకత్వం, కొత్త తరాన్ని ప్రోత్సహించాలి. ఇతర సామాజిక శక్తులను కలుపుకొని రాజ్యాధికారం వైపు ప్రయాణించాలి.

చేప మందుపై ఎందుకు రాద్ధాంతం?

సాంప్రదాయ దేశీయ చేపమందు వైద్యంపైన గత రెండు మూడు సంవత్సరాల నుండి కొన్ని వేదికల ద్వారా చేపమందును అశాస్త్రీయమైన వైద్యమని విమర్శలు వస్తున్నవి. గత నూట అరవై సంవత్సరాల నుండి చేప మందు వైద్యాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు. ఒక ఆంధ్రప్రదేశ్ నుండి కాకుండా ఇతర రాష్ట్రాల, దేశాల నుండి ఉబ్బస వ్యాధి గ్రస్తులు ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో వచ్చి చేపమందువేసుకొని ఉపశమనం పొందుతున్నారు. ఈ నూట అరవై సంవత్సరాల కాలం నుండి ఇప్పటి వరకు చేపమందు వేసుకొని ప్రజలు

ఉబ్బసం వ్యాధి నుండి ఉపసమం పొందారే తప్ప ఎక్కడ ఎలాంటి అనారోగ్యానికి గురైన సంఘటన మచ్చుకైనా కనిపించదు. ఎన్నో లక్షల రూపాయాల ఖర్చు చేసి ఫార్మాసూటికల్స్ కంపెనీల మందులు వాడిన ఉబ్బసం వ్యాధి నయం కాకుండా పోవడంతో; వ్యాధి గ్రస్తులు, చేప మందు ద్వారా మాకు ఉబ్బసం వ్యాధి పూర్తిగా తగ్గిందని అనేక సందర్భాల్లో మీడియా ద్వారా వ్యక్తపరిచారు.

చేప మందు వైద్యాన్ని బత్తిన సోదరులు తమ తాత తండ్రుల కాలం నుండి సాంప్రదాయంగా చేస్తున్న వైద్యం. ఏదో రెండు, మూడు సంవత్సరాల నుండి చేస్తున్న తాత్కాలిక వైద్యం కాదు. డబ్బుల కోసం చేస్తున్న వైద్యం మరీ కాదు. ప్రజల ఆరోగ్యం కోసం, తమ పూర్వీకుల వారసత్వ వైద్యాన్ని ప్రజలకు అందించడం కోసం, బత్తిని శంకర్‌గౌడ్ చేపమందు తయారు చేయడానికి తన స్వంత ఇంటిని అమ్మి వైద్యం చేసిన ఘనత కలిగిన త్యాగమూర్తులు వారు.

ఆయుర్వేద వైద్యంలో చేపమందు కూడా ఒక భాగం. సాంప్రదాయ వైద్యాన్ని ప్రజలు కొన్ని వేల సంవత్సరాల నుండి ఆదరిస్తున్నారు. ప్రజల ఆదరణ లేని ఏ వైద్యం ఎంతో కాలం నిలువ జాలదు. ఇది విజ్ఞాన వేదికలకు తెలియని విషయం కాదు. అదే సందర్భంలో ఆధునిక వైద్యం పేరిట మన దేశంలో అనుమతి లేనివెన్నో ఫార్మాసుటికల్స్ మందులను ప్రజల పైన ప్రయోగిస్తున్నారు. ప్రధానంగా భారతదేశం లాంటి పేద దేశాలపైన, సంపన్న దేశాలు వైద్యం పేర, ప్రయోగాల పేర రోగపీడితులపైన ప్రయోగిస్తున్నారు. ఇలాంటి మందుల వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్నో ఇతర అనారోగ్యాల బారిన పడి ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరి విజ్ఞాన వేదికలకు ఈ విషయం తెలియనిది కాదు. గుండె జబ్బులతో బాధపడి ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్స్ కోసం వెళ్లిన స్త్రీలు, పురుషులు మరియు చిన్నారులు ప్రతి పది మందిలో ముగ్గురు మృత్యువాత పడుతున్నారు. ఆధునిక

వైద్యం పేర ఎందరో అభాగ్యులు చనిపోతున్నారు. ఆ మరణాలు ఈ వేదికలకు ఎందుకు కనిపించడంలేదు. అదే సమయంలో ఈ మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా భారతీయ సాంప్రదాయ వైద్యానికి ఎంతో గుర్తింపు వచ్చింది. అందుకు ప్రత్యేక నిదర్శనం, బాబా రాందేవ్ యోగ, ధ్యాన విద్యలను అంతర్జాతీయ సమాజం అనుసరిస్తుండటం. కేరళ రాష్ట్రంలోని ఆయుర్వేద వైద్యానికి ప్రపంచంలో మంచి గుర్తింపు లభించటం. ఈ కోవలోనే బత్తిన సోదరుల వైద్యానికి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. అయితే బత్తిన సోదరుల వైద్యాన్ని వేదికలు అశాస్త్రీయం పేరిట దుష్ప్రచారాన్ని అంటగట్టడం భావ్యం కాదు. ఎందుకంటే దేశంలోని అత్యున్నతమైన ( ) ల్యాబరేటరీలు చేపమందును పరిశీలించి ఎలాంటి మానవ హానికర విష పదార్థాలు లేవని సర్టిఫికేట్ ఇచ్చినవి. దానినైన వేదికలు గుర్తించి చేపమందుపైన దుష్ప్రచారాన్ని ఆపాలి.

జనాన్ని చైతన్యం చేయడానికి ఇంకా ఎన్నో సమస్యలు విజ్ఞాన వేదికల ముందు ఉన్నాయి. ప్రధానంగా మన దేశంలో ఆధునికత పేర, బహుళజాతి పానీయాల ద్వారా, మెడిసిన్ ప్రయోగాల ద్వారా, విదేశీ వేషధారణ ద్వారా, సాంస్కృతికంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంపన్న దేశాలు మన దేశంలో చొరబడి మన సంపదను దోచుకుంటున్నాయి. మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. మనదేశ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. దీన్ని వేదికలు ప్రశ్నించాలి. అంతే గాని ఎలాంటి హాని లేని చేపమందు గురించి, ప్రజల్లో అపోహాలు సృష్టించి, ప్రజలను ఇబ్బంది పెడితే, ప్రజలకు వేదికలు దూరంకాక తప్పదు.

కల్లుగీతపై ప్రభుత్వాల చిన్నచూపు

కల్లు రాష్ట్రంలో మధ్యమని కొన్ని అభిప్రాయాలు చాలా మందిలో ఉన్నాయి. ప్రధానంగా ప్రభుత్వం కల్లును, మధ్యపానీయంగా భావిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన ప్రభుత్వ సెలవు దినాల్లో కొన్ని పండుగల్లో, ఎన్నికల సందర్భంలో కల్లుపైన ప్రభుత్వాలు మధ్యపాన షాపులవలె (వైన్) బందు పెడుతున్నాయి. దానిని వ్యతిరేకించవలసిన అవసరం గౌడులపైన ఉంది. కల్లు అనేది చెట్టు నుండి వచ్చిన ఒక ఔషదం దాన్ని సాంప్రదాయ పానీయంగా చూడాలి, మధ్యంగా చూడకూడదు. ప్రభుత్వమే కాదు కొన్ని దుష్టశక్తులు కల్లుపైన నైతిక దాడి చేస్తున్నాయి. కల్లుపైన వారికి నీచమైన అభిప్రాయం ఉంది. వారి నుండి కల్లుకు నైతిక మద్దతు కూడగట్టాలి. కల్లును సంస్కృతి, సంప్రదాయ పానీయమని, ఔషధమని ప్రచారం చేయాలి. ప్రధానంగా కల్లును మధ్యపానం నుండి తొలగించాలి. కొన్ని ప్రత్యేక పండుగల్లో, సెలవుల్లో కల్లును అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వాలు కల్పించాలి. అదే సమయంలో కల్లుకు నైతికమైన మద్దతు కూడగట్టి, గౌడ్‌లు చైతన్య ప్రచారాన్ని చేపట్టాలి. గ్రామాల్లో మండువ పండుగలు (కల్లు ఉత్సవాలు) చేపట్టాలి. గ్రామాల్లో కొత్త తరానికి కల్లును తాగమని ప్రోత్సహించాలి. అదే సందర్భంలో ప్రభుత్వాలు కల్లుకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. బహుళజాతి పానీయాలకు ధీటుగా మన కల్లును ప్రపంచ దేశాలకు రుచి చూపించాలి. వాటికి ధీటుగా మన కల్లును విదేశాల్లో మార్కెట్ చేస్తే ప్రభుత్వాలకు ఆదాయం వస్తుంది. ఇక్కడి వృత్తిదారులకు పని దొరుకుతుంది. మన సంస్కృతిని మన పానీయాల కమ్మదనాన్ని వారికి అందజేయవలసిన అవసరం ఉంది. ఈ పోటీ గ్లోబలైజేషన్‌లో మన దేశం సత్తా చూపించవచ్చు. అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే గ్రామీణ వృత్తులు, బ్రతుకులు ఎంతో అభివృద్ధివైపు పయనిస్తాయి.

నర్సరీల్లో తాటి, ఈత, కర్జూర మొక్కలు పంచాలి.

మన రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపైన, గౌడ్‌కులంపైన ప్రభుత్వాల చిన్న చూపుకు చిన్న ఉదాహరణలు. మన రాష్ట్రంలో ఉన్న అనేక ప్రాంతాల్లో ప్రతి డివిజన్‌కు ఒక నర్సరీ ఉంది. అందులో అనేక రకాల మొక్కలు దొరకడం మనం చూస్తుంటాం. ప్రధానంగా టేకు, వేప, కొబ్బరి, చింత, రాగి, జామ, దానిమ్మ, బొప్పాయి, నారింజ మొక్కలు, పూల మొక్కలు పెంచుతూ ఉంటారు. ఇందులో మాత్రం తాటి, ఈత, కర్జూర మొక్కలు మాత్రం పెంచరు. దానికి కారణం ఏమిటో తెలియదు. ఇప్పటి వరకు వివిధ పార్టీలకు అనుబంధంగా ఉన్న కల్లుగీత సంఘాలు సైతం ఈ విషయాలవైపు ఎన్నడూ మాట్లాడలేదు. ఏ పార్టీలు తాటి, ఈత, కర్జూర మొక్కల పంపకాన్ని నర్సరీల్లో ఎందుకు చేపట్టడంలేదు, అని ప్రశ్నించిన దాఖలాలు లేవు. ఇక్కడ తాటి, ఈత, కర్జూరపు మొక్కలకు ప్రకృతితో ఎంతో అవినాభావ సంబంధం ఉంది. ప్రకృతిలో కొండలు, కోనలు, నదులు, ఎంత అందమైనవో తాటి, ఈత, ... మొక్కలు అంత అందాన్ని కలిగి మనుషుల్లో ఆహ్లాదాన్ని అందిస్తాయి. నీడలేని వారికి కొన్ని వేల సంవత్సరాల నుండి నివాస అవసరాలకు తాటి సంపద, ఆకులు గూడై నీడనిచ్చి, అలసిపోయిన తరువాత కమ్మని కల్లుతో సేదతీర్చి, పొయ్యి కిందకు వంట చెరకు, తాటిముంజెలు, కమ్మని ఈత పండ్లు; వ్యవసాయ పనిముట్లకు, వంతెనలకు, ఉపయోగపడి, దానితో పాటు వర్షాలు ఎక్కువగా పడడానికి, తాటి చెట్లు ఈతచెట్లు ఎక్కువగా ఉపయోగపడతాయని, వాతవరణ పరిశోధకులు నిర్ధారించారు. ఇన్ని అనుకూలమైన ఉపయోగాలు తాటి, ఈత, ఖర్జూర మొక్కల ద్వారా ఉన్నపుడు ఈ ప్రభుత్వాలు నర్సరీల్లో తాటి, ఈత, కర్జూర మొక్కలు పంచకపోవడానికి కారణాలు ఏమిటి? ఇందులో ఏ మాత్రం సందేహం లేదు. ఈ దేశంలో వృత్తి దారులపైన ప్రభుత్వాలకు చిన్నచూపు. అణచివేత ధోరణి, అగ్రకుల పెద్దల నిర్లక్ష్యం, కక్ష సాధింపు తప్ప మరొకటి కాదు. ఎందుకంటే వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఎ.పి.

సీడ్స్, లాంటి ఎన్నో ప్రభుత్వ గుర్తింపు సంస్థలు ఉన్నాయి. కొత్తరకపు వ్యవసాయ సీడ్స్ ఈ దేశంలో ఎన్నో వచ్చాయి. మొగి పురుగుతో కొన్ని లక్షల చెట్లు చనిపోయినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఎ.పి.సీడ్స్ లాంటి సంస్థలు, తాటి, ఈత, కర్జూర మొక్కల హైబ్రీడ్ మొక్కల సీడ్స్ తయారుచేయాలి. దానితో పాటు ప్రతి నర్సరీలో తాటి, ఈత, కర్జూర మొక్కలు విధిగా పెంచాలి. ప్రభుత్వ స్థలాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఏజన్సీ భూముల్లో, నదీ పరివాహక ప్రాంతాల్లో తాటి, ఈత, కొబ్బరి, మొక్కలు పెంచి ప్రక్కతిలో తాటి, ఈత, కర్జూర మొక్కలను పెంచాలి.

గీతవృత్తికి పొంచి ఉన్న మరో ప్రమాదం?

రాష్ట్రంలో కల్లు గీతవృత్తిని వ్యూహాత్మకంగా నిషేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సన్నద్ధమైంది. ఈ నిర్ణయాన్ని కల్లుగీత సంఘాలు, గౌడకులం పెద్ద ఎత్తున వ్యతిరేకించకుంటే రాష్ట్రంలో మొత్తం గీతవృత్తిని దశలవారీగా అణచివేయడానికి వెంపర్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం 767 జి.వో.తో హైదరాబాద్ కల్లు కాంపొండ్లను మూసివేసి మూడు లక్షల మంది గౌడ కులస్తుల జీవన మనుగడను చిన్నాభిన్నం చేసింది. ఇరవై మంది డిపో పనివారు పస్తులతో, అప్పులతో, అభద్రతతో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినా ఏమాత్రం కనికరం లేకుండా ప్రభుత్వం వ్యవహరించింది. రాష్ట్ర హైకోర్టు సైతం మూసిన కల్లు దుకాణాలు తెరిపించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం మాత్రం గౌడులపై కక్షకట్టి సుప్రింకోర్డుకు వెళ్ళి గీతవృత్తిదారుల మనుగడపై ఉక్కుపాదం మోపింది. ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాల వెనుక లిక్కర్ లాబ్ధి ఉంది. లిక్కర్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం ఒక భాగమైతే, ఆర్థికంగా ఎదుగుతున్న గౌడులను అణచివేయడం మరొకటి.

ఇందులో ప్రభుత్వం యొక్క రాజకీయ దురుద్దేశం ఉందనటంలో సందేహంలేదు. ఆర్థిక ఎదుగుదలను అడ్డుకుంటూ రాజకీయంగా గౌడులను అణచివేయాలని ప్రభుత్వం ఆలోచన. ప్రభుత్వం ఒక్కటే చెబుతుంది - చెట్టులేని దగ్గర కల్లును నిషేధిస్తామని. ఆ లెక్క ప్రకారం హైదరాబాద్‌కు వచ్చే పాలు, పండ్లు, నిత్యావసర వస్తువుల సైతం నిషేధించాలి. వాటిలో కల్తీ లేదని నిరూపించాలి. అది కాకపోతే మంచికల్లు అందించే విధంగా తాటి, ఈత వనాలు పెంచాలి. పుష్కలమైన తాటి సంపద మన రాష్ట్రంలో ఉంది. దానిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. అందుకు ఎక్సైజ్ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని మంచికల్లు అందించాలి. కల్తీ నెపంతో వృత్తిని నిషేధించడం హేయమైన చర్య. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గీతవృత్తిని నిషేధించడానికి రంగం సిద్ధం చేసుకుంది. అందుకు ప్రభుత్వానికి ఒక మంచి అవకాశం దొరికింది (అదే గ్రేటర్ హైదరాబాద్). దీనితో రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో కలపడంతో మున్సిపీలిటీలలోని కల్లు దుకాణాలను రద్దుచేసే అవకాశాలు ఉన్నాయని వదంతులు వ్యాపిస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని ఇటు వృత్తి సంఘాలు, గౌడ కుల సంఘాలు ఐక్య ఉద్యమం ద్వారా ఎదురుకోకుంటే కల్లుగీత వృత్తిని నిషేధించే అవకాశాలు ఎంతో కాలం పట్టదు అనడానికి ఈ మూడు సంవత్సరాల అనుభవం చెబుతుంది. అందులో భాగంగానే ఎక్స్‌గ్రేషియాను రద్దు చేయడం, హైదరాబాద్ కల్లు డిపోలను మూసివేయడం గౌడుకులాన్ని రాజకీయంగా, అణచివేయడం జరిగింది. ప్రతి కులం రాజకీయ, విద్యా, సాంస్కృతిక ఎదుగుదల ఆర్థిక అంశాలపైన ఆధారపడి ఉంటాయి. అందుకే ప్రభుత్వం గీతవృత్తిపై దాడి మొదలుపెట్టింది. దానికి వ్యతిరేకంగా గౌడులు, గీతవృత్తి దారులు, గౌడజన కల్లుగీతవృత్తి పరిరక్షణ ఐక్య ఉద్యమాలు ఉవ్వెత్తున రావాలి. అణచివేతకు గురౌతున్న ఇతర సామాజిక కులాల మద్దతు కూడగట్టి కక్షకట్టిన ప్రభుత్వం కల్లు తెరిపించాలి.

గీతవృత్తిలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు

అది 1958వ సంవత్సరం మండువేసవి కాలం వరంగల్ జిల్లా జనగామ పాత తాలుక నెల్లుట్ల గ్రామం. ఈ గ్రామంలో తాటి వనసంపద ఆరోజుల్లో పుష్కలంగా ఉండేది. నెల్లుట్ల గ్రామంలో గుంట్ల వారిగ వనాలు ఉండేవి. తూర్పు తాల్లు, పడమర తాల్లు, రెండు గుంట్లుగా విడివిడిగా ఉండేవి. ఈ గ్రామంలో తాటిచెట్లు ఎక్కడానికి రెండు మూడు గ్రామాల నుండి గౌడ్లు వచ్చికల్లుగీసుకొని గీతవృత్తిపై ఆధారపడి జీవించేవారు. ఆ రోజుల్లో గుత్త పద్ధతుల్లో తాల్లు, అబ్కారివారు వనంలేని గ్రామాల గౌడ్లు ఇతర గ్రామాలకు వెళ్ళి, కల్లు గీసుకొని జీవించేవారు. ఆ పద్ధతిలోనే జనగామ మండలం పెంబర్తి గ్రామం నుండి వృత్తిరీత్యా కల్లుగీయడానికి అంబాల దేవయ్యగౌడ్ నెల్లుట్ల గ్రామంలో కల్లు గీయడానికి వచ్చాడు. కొన్ని సంవత్సరాల నుండి పెంబర్తి గౌడులు నెల్లుట్లలో వృత్తి కొనసాగిస్తున్నారు. దేవయ్యగౌడ్ ఆరు అడుగులు, ఎర్రటి శరీరం మంచి దేహదారుఢ్యం తెల్లటి పలువరస చూడచక్కని విగ్రహం కలిగి కలుపుగోలుగా వుండేవాడు. తోటి వారికి సేవచేయాలనే తపన కలిగినవాడు. వృత్తి పనుల్లో సైతం కొత్తగా పని నేర్చుకునేవారికి సహకరించడం చేస్తుండేవారు. కాలగమనంలో ఒకరోజు దేవయ్యగౌడ్ పడమటి తాళ్లల్లో పరుపుతాడుపై కల్లుగీస్తున్నాడు. మంచి ఎండాకాలం, ఆకాశమంత ఎత్తైన చెట్టెక్కి దేవయ్యగౌడ్ కల్లుగీస్తున్నాడు. ఇంతలో దూరం నుండి ఏదో పిలుపు వినిపిచింది. ఆ పిలుపు సరిగ్గా వినిపించడంలేదు. మళ్ళీ పిలిచిన శబ్దం... దేవయ్యగౌడ్ తాడుపైన కల్లుగీసుకొని తాడు దిగుతున్నాడు... ఏదో ఆత్రుతతో కూడుకున్న పిలుపు మళ్లీ దేవయ్యగౌడ్ చెవుల్లో పడింది. అప్పటికి దేవయ్యగౌడ్ తాటిచెట్టు పూర్తిగా దిగలేదు. దగ్గర్లో ఎరుకలి ఎల్లయ్య విలపిస్తూ ఆర్తనాదాలు పెడుతున్నాడు. దేవయ్యగౌడ్ తాడుదిగి, "ఏంది ఎల్లన్న ఏమైంది? హడావిడిగా ఉరుకొస్తున్నావు!, ఏమో చెప్పాలనుకుంటున్నావు! ఏంటి?" అన్నాడు. ఎరుకలి ఎల్లయ్య తూర్పు తాల్లల్లో మైసయ్యగౌడ్ కల్లుగీస్తూ...

మోకు మట్టల్లోపడి, కాళ్ళగుజి (కాళ్ళ బంధం) ఊడి తాడుపైన తలక్రిందులై ఊగులాడుతున్నాడు. వెంటనే వచ్చి రక్షిస్తే బ్రతుకుతాడు కాకుంటే చనిపోయే ప్రమాదం ఉందని ఎరుకలి ఎల్లయ్య, దేవయ్యగౌడ్‌తో చెప్పాడు. వెంటనే కల్లుకుండ క్రిందపెట్టిన దేవయ్యగౌడ్ మోకుగుజి పట్టుకొని మెరుపు వేగంతో పడమర తాళ్ల నుండి తూర్పుతాళ్ళలోనికి పరుగుపెట్టాడు. సుమారు రెండు కిలోమీటర్ల దూరము రెండు గుంట్లమధ్య వుంటుంది. పొలాలు, చెట్లు, గట్లు దాటుకుంటూ దేవయ్యగౌడ్ తూర్పుతాళ్ళలోకి ప్రవేశించాడు. అప్పటికి మైసయ్యగౌడ్ తాడుపైన ప్రాణాలను బిగపట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఎవరైనా వచ్చి రక్షిస్తారా!.. అంటూ చూస్తున్నాడు. ఇంతలో మైసయ్యగౌడ్‌కు ఒక శక్తివంతమైన మాట తరంగంలా వినిపించింది. మైసయ్య ఏమీ భయపడకు. నేను తాడుపైకి వచ్చి నిన్ను కిందికి తీసుకువస్తా అంటూ దేవయ్యగౌడ్ అభయమిచ్చాడు.

మైసయ్యగౌడుకి పోయిన ప్రాణం తిరిగివచ్చింది. చెమటలు పట్టిన శరీరంతో దమ్ము పట్టిన దేవయ్య గౌడ్ - తాటిచెట్టు శరవేగంగా ఎక్కి పైనున్న మైసయ్యగౌడ్‌కు గుజి కాళ్ళకు అమర్చి మండల్లో చిక్కిన మోకును సవరించి మైసయ్యగౌడ్‌ను యథాస్థితికి చేర్చాడు. మిత్రునికి సహకరించిన దేవయ్యగౌడ్ శరీరం నుంచి చెమటలు దారలుగా కారుతున్నాయి. దమ్ము గుక్క తిప్పరావడంలేదు. రెండు కిలోమీటర్ల దూరము నుండి పరుగెత్తుకు రావడం, ఆకాశమంత చెట్టు శరవేగంతో, ఎక్కడంవల్ల తీవ్ర ఆయాసంతో ఉన్నాడు. ఏదో ప్రమాదం ముంచుకొస్తోంది. ముఖంలో మార్పులు కన్పిస్తున్నాయి. శ్వాస తీసుకోవడానికి కష్టంగా ఉంది. ఎలాగో మైసయ్యగౌడ్, దేవయ్యగౌడ్ చెట్టు మొదలుకు వచ్చారు. దేవయ్యగౌడ్ కాలు భూమిపై పడింది. అప్పటికి పడమర తాళ్లల్లో ఉన్న దేవయ్యగౌడ్ పెదనాన్నలు, చిన్నాన్నలు, అన్నలు, స్నేహితులు అందరూ తూర్పు తాళ్ళ దగ్గర ఉన్న చెట్ల క్రింద నిలబడ్డారు. దేవయ్యగౌడ్ మోకు కొక్కెం తీసి తన పెద్దన్న అంబాల మల్లగౌడ్‌పై

ఒరిగిపోయాడు. దేవయ్యగౌడ్ గుండె ఆగిపోయింది. మనిషే చల్లపడిపోయాడు. అంతా నిశ్శబ్దం! దేవయ్యగౌడ్ చనిపోయాడు. ఒక వీరుని మరణం సంభవించింది. ఆకాశంలో తారగా మిగిలాడు. అందరూ అక్కడ రోధిస్తున్నారు.

ఎదుటివారి ప్రాణాలను రక్షించడానికి దేవయ్యగౌడ్ చేసిన త్యాగం సాధారణమైనదికాదు. అది ఒక వీరుడి మరణం! దేవయ్యగౌడ్ మన మధ్యలో లేకపోవచ్చు కానీ, అతని త్యాగం నిలిచిపోయింది. తోటివారికి సహకరించాలనే తపన స్వంతలాభం కొంత మానుకొని పొరుగువారికి సహకరించాలనే తపన తగ్గుతున్న నేటి సమాజంలో తోటి గీతవృత్తి దారుడిని రక్షించి తన ప్రాణాలను పణంగా పెట్టిన దేవయ్యగౌడ్‌కు వేయికోట్ల వందనాలు.

గీత వృత్తికి సంబంధించి సమగ్ర చట్టం చేయాలి?

మనరాష్ట్రంలో లక్షలాది మంది గీత కార్మికులు-తాటి చెట్టును ఇల్లుగా ఆరాధిస్తున్నారు. ఎండా వానా లెక్క చేయకుండా చెట్లెక్కి జీవన పోరాటం సాగించే వీరి బతుకుల్లో ఇప్పుడేమైనా సుఖసంతోషాలున్నాయా?

'కాలం మారుతోంది. కాలంతో పాటు పరిస్థితులు మారతాయి' అని మామూలుగా అంటారు. కానీ 'కాలం మారదు మనుషులే మారతారు, అనేవారున్నారు. ఏది మారినా, ఎవరు మారినా 'గీత కార్మికుల దుస్థితి'లో మాత్రం ఏ మార్పూ కనిపించడంలేదు.

మన రాష్ట్రంలో లక్షలాది మంది గీత కార్మికులు-తాటి చెట్టును

తల్లిగా, ఈతచెట్టును ఇల్లుగా ఆరాధిస్తున్నారు. ఎండావానా లెక్క చేయకుండా చెట్లెక్కి జీవన పోరాటం సాగించే వీరి బతుకుల్లో ఇప్పుడేమైనా సుఖసంతోషాలున్నాయా?

వరంగల్ జిల్లా జనగాం మండలం-పెంబర్తి గ్రామంలో 75 యేళ్ల అంబాల మల్లాగౌడ్-నాటి పరిస్థితుల గురించి నేటి స్థితిగతుల గురించి ఏమంటారో విందాం.

"మా చిన్నప్పటి రోజులు ఇబ్బందుల్లేకుండా గడిచాయి. వస్తుమార్పిడి విధానం వల్ల కల్లు తీసుకుని ధాన్యం నుండి నిత్యావసర వస్తువుల వరకూ అన్నీ ఎలాంటి లోటు లేకుండా ఇచ్చేవారు. గుత్త పద్ధతిలో ఎన్ని చెట్లయినా తీసుకుని మంచిగా బతికేవాళ్లం. ఆ రోజుల్లో కల్లుకు ప్రత్యామ్నాయంగా ఎలాంటి పానీయాలూ లేవు. పట్టేదారుల సమస్యలాంటివి మొదట్లో లేవు. చెట్టు పన్ను మాత్రం నైజాంవారికి చెల్లించేవారు. పట్టేదారుకు పన్నులేదు. వెయ్యి చెట్లకు కలిపి రూ.100/-ల వరకు పన్ను చెల్లించే వాళ్లం. చెట్టుపై పూర్తి హక్కు గీత కార్మికుడికి ఉండేది. వృత్తి విద్యే ఆ రోజుల్లో పెద్ద చదువుగా భావించడం వల్ల, మా కుటుంబాల్లో చదువుకునేవాళ్లు ఎక్కువ మంది ఉండేవారు కాదు. అటువంటి పరిస్థితుల్లో మద్రాసు సర్కారు సిస్టమ్ ద్వారా నైజాం సర్కారు కాంట్రాక్ట్ సిస్టమ్‌పెట్టి కాంట్రాక్టర్లకు అధికారం ఇచ్చారు. దాంతో కల్లుగీతలో సంక్షోభం ప్రారంభమైంది. కల్లుగీతపై భూస్వాములు, పెత్తందారులు తమ అజమాయిషీ సంపాదించారు. తెలంగాణా ప్రాంతంలో నైజాంకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దున్నే వానికే భూమి అన్నట్లు, 'గీసే వానిదే చెట్టు' నినాదం ముందుకు వచ్చింది!"

మరి అదే గ్రామంలో ఉన్న 35 యేళ్ల బూడిద రవి ఇప్పుడున్న స్థితిగతుల గురించి ఏమంటున్నాడో విందాం...

"నేడు గీత వృత్తితో జీవనం కడుదయనీయంగా మారింది. కల్లు అమ్మకాలు పడిపోయాయి. తాటి, ఈత వనసంపద తగ్గింది. మొగి పురుగులవల్ల, కరువులవల్ల చెట్లు గెలలు వేయడం లేదు. ఇతర పానీయాల వాడకం పెరిగింది. బెల్టు షాపులు, బ్రాందీ షాపులు, నాటుసారా వచ్చిన తర్వాత కల్లు అమ్మకాలు పూర్తిగా పడిపోయాయి. మరో పక్క పట్టేదారుల సమస్య, మూడు రకాల పన్నులు, చెట్టుపై గీత కార్మికుడికి హక్కు లేకపోవడం, ఎక్సైజ్ అధికారుల వేధింపులు ఎక్కువగా ఉన్నాయి. గీత వృత్తికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమగ్ర చట్టం లేదు. ఈ వృత్తి ద్వారా ప్రభుత్వానికి దాదాపు 100 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా, గీత వృత్తిదారులను మాత్రం ఆదుకోవడం లేదు. చెట్లపై నుంచి పడి మరణించినవారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో జాప్యం, వైద్య సౌకర్యం అందించడంలో లోపం ఉన్నాయి. ఈ మధ్యకాలంలో తాటి, ఈత చెట్లను నరికివేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. త్రిఫ్టఫండ్, సభ్యత్వరుసుము పెంచడం వంటి వ్యతిరేక చర్యలు చేపడ్తోంది. నిరుపేద వృత్తిదారులపై దౌర్జన్యాలు, గ్రామ బహిష్కరణలు, వేధింపులు ఇటీవల ఎక్కువయ్యాయి. పట్టేదారులు గ్రామాల్లో చెట్లు ఎక్కనివ్వడంలేదు. కొన్ని గ్రామాల్లో చెట్ల పన్ను ఎక్కువ కావాలని వేధించడం, తాటి, ఈత వనాలు నరికివేయడం పెరిగింది. సామాజిక ఆర్థిక దోపిడీ, దాడులు ఎక్కువవుతున్నాయి. గత్యంతరం లేని స్థితిలో గీత కార్మికులు వృత్తిని వదిలిపెట్టి, ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు!

ఈ నేపథ్యంలో చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు కల్లు గీతవృత్తి రాష్ట్రంలో దయనీయస్థితిలో ఉంది. నేటి ప్రభుత్వ విధానాలవల్ల అది కూడా తీవ్ర ప్రమాదంలో పడింది. జి.వో.767 ప్రకారం జంటనగరాలు, రంగారెడ్డిజిల్లాలోని కల్లు సొసైటీలు రద్దు కావడంతో ప్రత్యక్షంగా,

పరోక్షంగా కల్లుగీత వృత్తిదారులకు పనిలేకుండా పోయింది. 767 జీ.వో. ప్రకారం-50 కి.మీ. చెట్టు పరిధి దాటితే సొసైటీలు రద్దు అవుతాయి. ఈ జీ.వో. అమలు కల్లు గీత కార్మికులపై కక్షసాధింపు చర్య తప్ప మరొకటి కాదు.

ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయరంగ సంక్షోభంతో ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చేనేత వృత్తి దారులు కూడా ఆ దారిలోనే ఉన్నారు. కల్లు దుకాణాలు మూతపడడంతో రాష్ట్రంలో పదిహేను మంది కల్లు కాంపౌండు కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. తరతరాలుగా వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీతకార్మికుల ఉపాధిని హరించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది?

దేశంలోని తాటి, ఈత వనసంపద మన రాష్ట్రంలో పుష్కలంగా ఉంది. వీటిని పక్క రాష్ట్రంలో ఉపయోగించుకుంటున్నట్లు మన రాష్ట్రంలో ఎందుకు ఉపయోగించరు?

మొదట రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో, దాని పక్కన గల రంగారెడ్డి జిల్లాలో గీతవృత్తిని నిషేధిస్తే, ఆ తర్వాత రాష్ట్రం మొత్తంలో నిషేధించడం తేలికవుతుందని ప్రభుత్వం భావిస్తోందా? చీప్ లిక్కర్ వ్యాపారులు, కాంట్రాక్టర్ల ఒత్తిడికి తలొగ్గి కల్లుగీత వృత్తిని ప్రభుత్వం అణచివేస్తోంది తప్ప మరొకటి కాదు. ఇదే వైఖరిని కొనసాగిస్తే, ముందు ముందు కల్లుగీత వృత్తిదార్ల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం మూల్యం తప్పకుండా చెల్లించాల్సి ఉంటుంది!

రానున్న సంక్షోభం?

తెలుగుదేశం ప్రభుత్వం పడిపోయిన తర్వాత రాష్ట్రంలోని బి.సి. కులాలు ప్రధానంగా కల్లు గీత కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేస్తుందని ఆశల పల్లకిలో ఊరేగారు. ప్రజాదరణ పొందిన రాజశేఖర్‌రెడ్డి గీత కార్మికులకు ఏదో మేలు చేస్తాడని ఆశించారు. దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం దఫ దఫాలుగా గీతవృత్తిని రద్దు చేసే పనిలో నిమగ్నమయింది. ఇప్పటికే హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలు ఇతర అనేక పట్టణాలలో దుకాణాలను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఉన్న ఎక్స్‌గ్రేషియాను బీమాకంపెనీలకు అప్పగించి హక్కు నుండి అడుక్కునే స్థాయికి తెచ్చింది. ప్రధానంగా బీమాకంపెనీలకు అప్పగించటం కల్లుగీత వృత్తిని ప్రవేటీకరించడంలో భాగమే తప్ప మరొకటి కాదు. రానున్న రోజుల్లో ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం మేరకు కల్లుగీత కార్పొరేషన్ మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం పై ఇప్పటికే మద్యం అమ్మకాలను పెంచి, గ్రామీణ ప్రాంతాలలో కల్లు అమ్మకాలను గణనీయంగా రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. ఒకవైపు వ్యవసాయ రంగానికి వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్నరాష్ట్ర ప్రభుత్వం. మరోవైపు ఉన్న చేతి వృత్తుల సంక్షేమానికి నిధులు కేటాయించక పోగా సంస్కరణల పేరుతో అనేక కార్పొరేషన్స్ మూసి వేసే ప్రయత్నంలో నిమగ్నమైంది. ఇలాంటి పరిణామాలవల్ల సామాజిక సమతుల్యం దెబ్బతినడంతో పాటు వృత్తిదారుల కుటుంబాలు అభద్రత ఏర్పాటుకు దోహదం చేసేలా ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయి. ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి.

దేశీయ పానీయం కల్లును కాపాడుకుందాం!

మన రాష్ట్రంలో తాటి, ఈత, కర్జూర, తాటి రకం వనసంపద విస్తారంగా ఉంది. వీటి నుండి వచ్చే కల్లు ఎంతో స్వచ్ఛమైనది. ఒక్క మాటలో తల్లి పాలు ఎంత మెరుగైనవో, తాటి రకపు స్వచ్ఛమైన కల్లు కూడా మన శరీరానికి అంత ఆరోగ్యమైనది. అందుకు నిదర్శనం మన పూర్వీకులు, ఋషులు, మునులు కల్లును సేవించారు. మన పురాణాల్లో దేవతలు సైతం కల్లును సేవించారని అందుకే కల్లు సురాపానంగా నామాంతరం చెందింది. ప్రధానంగా కల్లు ఎక్కువగా ఉండే తెలంగాణలో కల్లును గ్రామ దేవతలకు సాకపోస్తారు. కొన్ని పండుగలు కల్లు లేనిదే జరుగవు. అందులో ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, నల్లపోచమ్మ, ఉప్పలమ్మ, మహంకాళమ్మ, దుర్గమ్మ, మైసమ్మ మొదలగు పండుగలలో కల్లుది తిరుగులేని స్థానం. తెలంగాణ గ్రామీణ జీవన విధానంలో కల్లు అంతర్భాగం. ఈ మధ్య కాలంలో పరిశోధనలు చేసిన డాక్టర్లు,రీసెర్చ్ స్కాలర్స్ కల్లు ఆరోగ్య కరమైన పానీయమని, దీర్ఘకాలికమైన అనేక వ్యాధులు కల్లుద్వారా నయం అవుతాయని, ఎన్నోరకాలైన పోషక విలువలు ఉన్నాయని నిర్ధారించారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కామెర్లు అయినవారు, నరాల బలహీనత ఉన్నవారు, పాండురోగం ఉన్నవారు కల్లును ఔషధంగా సేవించడం జరుగుతుంది. ఈ మధ్య కాలంలో కల్లుపైన కల్లుగీత వృత్తిపైన పెద్ద ఎత్తున దాడి మొదలైంది. అందులో ప్రధమమైంది కల్లు అనేది కల్తీ అని, కల్లు త్రాగేవారు రెండవ తరగతి పౌరులని, కల్లుగీసేవారిని చిన్న చూపు చూడడం ఈ మధ్యకాలంలో బాగా పెరిగింది. కల్లును అందరూ ఇష్టంగా సేవిస్తూనే ఒక సామాజిక అంటరాని పానీయంగా నెట్టివేస్తున్నారు. దీనికి తోడు ఈ మధ్య కాలంలో కోక కోలా, థమ్సప్, పెప్సీ లాంటి బహుళజాతి కూల్ డ్రింక్స్ ప్రచారాన్ని మన తెలుగు సినిమాల్లోని అగ్రహీరోలు, హీరోయిన్లు, ఆటగాళ్లు

కల్లుక ౕ, ప్రభుత్వం టి.వి.ల ద్వారా పత్రికల ద్వారా ప్రచారం
కల్పించాలి. కల్లు, కల్లుగీత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్
కల్పించాలి. గౌడ్‌ల సమస్యలను గుర్తించి సాంప్రదాయ పానీయమైన
కల్లులాంటి దేశీయ పానీయాలను కాపాడి వాటికి ఆదరణ కల్పిస్తే
మేధావులు, విద్యావంతులు సామాన్యులు హర్షిస్తారు. లేకుంటే రానున్న
రోజుల్లో బల మైన కల్లుగీత ఉద్యమాలు రాకతప్పవు. దానికి బాధ్యత ఈ
ప్రభుత్వాలే వహించాలి.

గీత వృత్తిలో మరణాలపై ప్రశ్నించండి

ప్రపంచం నేడు కుటీర (గ్లోబలైజేషన్) గ్రామంగా మారుతుంది.
ఎంతో శాస్త్ర సాంకేతికత పెరిగింది. పారిశ్రామికీకరణలో, వ్యవసాయ
రంగంలో ఎన్నో మార్పులు వచ్చిన ఈ సందర్భంలో కొన్ని సమూహాలు,
కొన్ని జాతుల, వివక్షకు గురి అవుతూ వస్తూనే ఉన్నాయి. అందులో
మన గౌడు కులం వృత్తి, మన వృత్తిదారులు కొన్ని వేల సంవత్సరాల
నుండి చెట్లు ఎక్కి కల్లుతీయడం జరుగుతుంది. ఈ క్రమంలో ఎన్నో
వేల మంది గీత వృత్తిదారులు తమ ప్రాణాలు వదిలారు. వారి యొక్క
మరణాల లెక్కలు వనాలకే తెలుసు-ఈ పాలకులకు మాత్రం వారి
మరణాలు ఎప్పుడు పట్టలేదు. ఆధునిక యుగంలో గీత కార్మికులు ఎక్కడో
ఒక చోట రోజు చెట్టుపై నుండి మరణించడం నేటికి పేపర్లలో చూస్తూనే
ఉన్నాం. దీనికి పరిష్కారం వెతకవలసిన అవసరం. పాలకులకు, ఉద్యమ
సంఘాలకు ఉంది. గీతవృత్తిలో ఈ మరణాలు ఎన్నాళ్లు, కల్లు గీత
ఉద్యమంతో ఎన్నో రాజకీయ పార్టీలు బలమైన రాజకీయ ఉద్యమాలు
నిర్మించుకొని ఎమ్.ఎల్.ఎ.లు ఎమ్.పి.లు అవుతున్నారు. వారి

సమస్యలతో ఇప్పటికి రాజకీయాలు చేస్తూనే ఉన్నారు. ఏనాడైన ఈ పార్టీలు గీతవృత్తి దారుల సమస్య అయిన చెట్లపై నుండి మరణించడాన్ని తీవ్రంగా పరిగణించాయా? ఎన్నడు పరిగణించలేదు. ఎందుకంటే చెట్లపై నుండి మరణించేవారు కమ్మ, కాపు, రెడ్డి, వెలమ, నాయుడు చౌదరి కాదు కాబట్టి, పాలకులకు గౌడుల ఆదాయం కావాలి. ఉద్యమ పార్టీలకు జెండాలు మోయడానికి గౌడులు కావాలి. వారి శవాలు గుట్టలుగా పేరుకుపోయిన ఎవరికి పట్టదు. ఈ సమస్యల నుండి గౌడులు బయట పడాలి. వారికి పట్టింపు ఏది గౌడుల హక్కుల కోసం గౌడులే ఉద్యమించాలి. నొప్పి ఉన్న వారే మందు వేసుకోవాలి. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న గౌడులు ప్రశ్నించే శక్తి పెంచుకోవాలి. మన ఓటు బ్యాంక్‌ను, మన రాజకీయ చైతన్యాన్ని, మన జీవన సమస్యలని ఎన్నో అగ్రకుల రాజకీయ పార్టీలు, ఎంతో ఉపయోగించుకొని ఎంతో ఎత్తుకు ఎదిగినవి. మనం (గౌడులు) మాత్రం ఇంకా చెట్లు ఎక్కి మరణించడం జరుగుతూనే ఉంది.

ఎన్నాళ్లు వృత్తిలో మరణాలు అందుకే ప్రశ్నించాలి. ఎన్నాళ్లు గౌడులతో ఉద్యమ పార్టీల చెలగాటాలు - ప్రశ్నించండి. పాలకులకు - ఆదాయం తప్ప - మన ఆదరణ అవసరంలేదా అని ప్రశ్నించండి.. గౌడ వృత్తిలో మరణాలు - ఎన్నాళ్లు అని ప్రశ్నించండి. మన ఓట్లతో - రాజకీయ పునాదులు నిర్మించుకున్న పార్టీలను ప్రశ్నించండి. వృత్తిలో మరణాలను ఆపండి అని ప్రశ్నించండి.

నగరంలో తాటిముంజల వ్యాపారం జోరు

మనరాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరంలో తాటి ముంజల వ్యాపారం ఎంతో లాభసాటిగా కొనసాగుతుంది. ఈ మధ్య కాలంలో నగరంలోని అనేక ముఖ్య కేంద్రాల్లో తాటి ముంజల వ్యాపారం జోరుగా

కొనసాగుతుంది. దీనితో వందలాది/జనులకు తాటిముంజలతో ఉపాధి లభిస్తుంది. ప్రధానంగా నల్లగొండ, మెదక్, వరంగల్, కరీంనగర్ నుండి తాటి ముంజలను లారీల్లో డి.సి.యమ్‌ల్లో (ట్రాలీ అటాల్లో తీసుకువచ్చి మార్కెట్‌కు తరలించి, అక్కడి నుండి అనేక ప్రాంతాలకు తాటి ముంజలను చిన్న వ్యాపారులకు పంపిణీ చేస్తున్నారు. దీనితో పెద్ద వ్యాపారులు చిన్న వ్యాపారులు పెద్ద ఎత్తున లాభాలు పొందుతున్నారు. తాటి ముంజల వ్యాపారం సీజన్‌లో నగరంలో రోజుకు ఐదు లక్షల వరకు జరుగుతుందని ప్రాథమిక సర్వేలో తేలింది. ప్రభుత్వం ఇంకా ప్రత్యేకమైన స్టాల్స్ ఏర్పాటు చేసి సహకరిస్తే తాటి ముంజల వ్యాపారం ఎంతో అభివృద్ధి చెందుతుంది. అందుకు ప్రభుత్వం, గీత సహకార కార్పొరేషన్ సహకరించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి. దానికి ప్రత్యేకమైన రుణసదుపాయం కల్పించాలి.

శ్రీలంకలో తాటి, ఈతకల్లుతో మద్యం తయారి

తాటి, ఈత కల్లుతో శ్రీలంక దేశంలో ఎంతో విలువయిన రమ్ము, జిమ్ము విస్కీలకు సంబంధించిన ముడిసరుకు పదార్థాన్ని కల్లు నుండి తీసి మధ్యం తయారికి ఉపయోగిస్తున్నారు. ఇక్కడ తీసిన కల్లును ప్రభుత్వమే నేరుగా గీతవృత్తి దారుల నుండి కొనుగోలు చేస్తుంది. గీత వృత్తి దారులు నేరుగా ప్రభుత్వానికే విక్రయించడం ద్వారా ఆర్థికంగా ఎంతో లాభపడుతున్నారు. ఇదే కాకుండా తాటి, ఈత ఉత్పత్తి ఇక్కడి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.

దక్షిణాఫ్రికాలో కల్లు, కల్లుగీత ఉత్పత్తులకు ప్రోత్సాహం

అతి పెద్ద దేశమైన దక్షిణ ఆఫ్రికాలో కల్లు, కల్లు గీత ఉత్పత్తులను అక్కడి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని తాటి ఈత ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రభుత్వం ఎగుమతి చేసి లాభాలు ఆర్జిస్తుంది. మన రాష్ట్రంలో అలాంటి విధానాన్ని అమలు చేసి కల్లుగీత వృత్తిదారులకు ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించి, ఆదుకోవాలి.

కల్లుగీతలో కల్తీకి కారకులెవరు?

కల్లుగీత వృత్తిని కల్తీ పేరుతో ప్రభుత్వాలు అనేక విధాలుగా ఆంక్షలు, వృత్తిపైన నిషేధాలు విధిస్తూ కల్లుగీత వృత్తి అంటేనే కల్తీగా భావిస్తున్నాయి. కల్తీని ప్రోత్సహించేది ప్రభుత్వ ఎక్సైజ్ విధానంలో ఉన్న లోపాలే కారణం తప్ప నిజమైన కల్లు వృత్తి దారులు ఎంత మాత్రం కారణం కాదు.

కల్తి కల్లు పెరగటానికి మరో బలమైన కారణం - రెంటల్ విధానం. రెంటల్ విధానంలో ప్రభుత్వాలు రాబడికోసం స్థానిక సొసైటీల పైన శక్తికి మించిన పన్నులు విధించి కల్లులో కల్తిని ప్రోత్సహించారు. ఈ విధానంలో కల్లు గీతవృత్తిలో కాంట్రాక్టర్ల ప్రవేశం జరిగింది. నిజమయిన గీత పనివారికి స్థానం లేకుండా పోయి వృత్తిలో ధనవంతుల ప్రవేశం ఆరంభమై, నిజమైన కల్లుగీత పనివారు వృత్తిలో స్థానం కోల్పోయి తమ వృత్తిలో తాము బానిసలుగా మారవలసి వచ్చింది. రెండు పూటల భోజనం కోసం సంవత్సరాల తరబడి చెట్లు ఎక్కి కల్లు తీయడం - డిపోలో కార్మికులుగా పనిచేయడం నేటి వరకు జరిగింది.

కల్లు దుకాణ నిర్వాహకులు మాత్రం ఆర్థికంగా ఉన్నతస్తులుగా మారారు. ఈ క్రమంలో వృత్తిని వ్యాపారం చేసిన కల్లుగీత కాంట్రాక్టర్లు వృత్తిలో వచ్చిన డబ్బులతో ఇతర వ్యాపారాల్లోకి ప్రవేశించారు. ఇక్కడ నిజమైన కల్లుగీత వృత్తిదారును ప్రభుత్వాలు కల్తీకి ముడిపెట్టి వారికి పనిలేకుండా చేశాయి. కొన్ని సంవత్సరాల తరబడి వృత్తిని నమ్ముకొని వేరే ఏ పని తెలియని కల్లుగీత పనివారికి మూసివేత వారి బ్రతుకులపైన గుదిబండగా మారింది. వారి జీవితాల్లో కల్లోలాన్ని సృష్టించింది.

దీనితో దిక్కుతోచని కల్లుగీత పనివారు ఆత్మ హత్యలు సైతం చేసుకున్నారు. కల్లుగీతలో కల్తీని ప్రోత్సహించింది ఈ వృత్తిలోకి ప్రవేశించిన కులేతరులు. కులేతరులు వృత్తిలో ప్రవేశించడం వీరికి వృత్తిపరమైన లాభం తప్ప మరో ప్రయోజనం అవసరం లేదు. ఇక్కడ కులేతరులు కల్లుగీత కాంట్రాక్టర్ల లాభాల కోసం క్లోరోఫైడ్ – డైజోఫాంలాంటి మత్తు పదార్థాలను కలిపి కల్లుకు కల్తీని అంటగట్టారు. దానితో వృత్తి నైతికంగా దెబ్బతినడం ఆరంభించింది. ఆధిపత్యం కలిగిన అనేక ప్రాంతాల్లో అగ్ర కులాలు వృత్తిని కల్తీచేసి గీతవృత్తిని భ్రష్టుపట్టించారు. ఇప్పటికీ గీతవృత్తిలో కులంలో ఆర్థిక పరమైన వ్యత్యాసాలు భూమికి, ఆకాశానికి ఉన్న తేడాలు ఉన్నాయి. వృత్తిలో సైతం వ్యవసాయ రంగంలాగానే కూలీ రైతులు, భూస్వాములు ఎలాగో పేద వృత్తి దారులు, మధ్యతరగతి గౌడులు ఆర్థికంగా బలపడిన వ్యక్తులు ఉన్నారు. ఇక్కడ మరో విషయం కల్తీకి కాంట్రాక్టర్లు కారణం తప్ప – కల్లుగీత పనివారు కాదు. ఇక్కడ ప్రభుత్వాలను – కొన్ని అంశాలపై ప్రశ్నించాలి. గడిచిన ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వృత్తి దారుల డబ్బులను పన్నుల రూపంలో వృత్తి దారుల వద్ద నుండి వసూలు చేసి ప్రభుత్వ రాబడి పెంచుకుంటున్నాయి. గీత పనివారల అభివృద్ధి కోసం – తాటి ఈత వనాల అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వాలు పెద్ద ఎత్తున తాటి, ఈత వనాలు పెంచి ఉంటే వృత్తిలో కల్తీ ప్రస్తావన వచ్చి

వుండేది కాదు. ఒక సమగ్రమయిన ఎక్సైంజ్ విధానం ఉంటే – కల్లు గీతలో కాంట్రాక్టర్ల ప్రవేశం జరిగి ఉండేది కాదు. పన్ను విధానంలో రాబడి కోసం ప్రభుత్వం రెంటల్స్ ఎక్కువ విధించడం – చెట్ల పెంపకం చేపట్టక పోవడం – వృత్తిలోకి వృత్తేతరకులాలు ప్రవేశించడం – ఎక్సైంజ్ విధానం లోపాల వల్ల కల్లు గీత వనాల పెంపకాన్ని ప్రోత్సహించక పోవడం – కల్లు త్రాగమని ప్రోత్సహించకపోవడం రియల్ ఎస్టేట్ వల్ల వనాల నరికివేత మొగిపురుగు వల్ల వనాలు చనిపోవడం తాటి, ఈత వనాల హైబ్రిడ్ విత్తనాలు, వృత్తిపనివారికి ప్రభుత్వాల అందజేయలేకపోవడం మొదలగునవి వృత్తిని నిర్వీర్యం చేసినవి. అంతే తప్ప కల్తీకి కల్లుకు గీత పనివారులు బాధ్యులు కాదు.

నిజమైన కల్లుగీత పనివారిని ఆదుకోవడానికి ఇప్పటికయినా ఒక సమగ్రమైన విధానం ప్రకటించి, నిరుపేద వృత్తి దారులను ప్రభుత్వం ఆదుకోవాలి. లక్షలాదిమంది వృత్తికారులు ఆదరించబడిన వృత్తిని కల్తీ పేరుతో నిషేధించడం – ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లుని తగులబెట్టినట్లుగా ఉంటుంది.

ఎల్లమ్మ పండుగ

గౌడుల ఆడపడుచుగా ఎల్లమ్మను పూజిస్తారు. ప్రతి గౌడు తాళ్లకు వెళ్లే ముందు, ఎల్లమ్మను మొక్కి తాళ్లు ఎక్కడానికి వెళతారు. గ్రామీణ పండుగల్లో ప్రతి గ్రామంలో గౌడులు ఎల్లమ్మ పండుగలు జరుపుకునే సంప్రదాయాన్ని పాటిస్తూ ఉంటారు.

మండువ పండుగ

గ్రామాల్లో గౌడుల పాత్ర ఎంతో కీలకమైనది. ప్రతికులం వారు రోజూ సాయంత్రం కల్లు మండువ దగ్గరకు వచ్చి కల్లు తాగి వెళ్తుంటారు.

తరతరాల నుండి వస్తుంది. ప్రస్తుత ఆధునిక యుగంలో ఈ సంప్రదాయం విచ్ఛిన్నం అవుతుంది. దాని పెంపొందించవలసిన అవసరం ప్రస్తుతం ఉంది. బహుళజాతి పానీయులకు కోట్ల రూపాయలు ఇచ్చి వ్యాపార ప్రకటనలు ఇస్తున్న ఈ తరుణంలో కల్లు త్రాగమని ప్రభుత్వాలు చెప్పవు. మనం ప్రచారం చేసుకునే శక్తి మనకు లేదు. ఇలాంటి సమయంలో మన కల్లుకు మనమే ప్రచారం కల్పించుకోవలసిన అవసరం ఉంది. మన దేశీయ పానీయమైన కల్లును – మనవారికి మన కొత్తతరానికి అలవాటు చేయవలసిన అవసరం ఉంది. అందుకు ప్రతి సంవత్సరం గౌడులు ప్రతి గ్రామంలో... మండువ పండుగ జరపాలి. ఈ పండుగ ప్రత్యేకత ఏమిటి అంటే, మన గౌడు తాటిచెట్టు ఎక్కి కల్లు తీసుకువచ్చి బొట్టు పెట్టి, కొబ్బరికాయకొట్టి, గ్రామంలోని సర్పంచ్‌గాని, నియోజక వర్గ ఎమ్.ఎల్.ఎ. ను గాని పిలిచి గ్రామంలోని ఇతర కులాల వారిని పిలిచి కల్లు త్రాగించాలి. ఈ పండుగ సందర్భంగా, కల్లు ప్రాధాన్యతను, దాని చారిత్రక నేపధ్యాన్ని పోషక విలువల్ని వివరించాలి. గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యా వంతులు, మేధావులతో కల్లు యొక్క ప్రాధాన్యతను, ఉపన్యాసాల ద్వారా ప్రజలకు తెలియ చెప్పాలి. ఈ విధమైన విధానం ద్వారా, మన కల్లుగీత వృత్తికి నైతిక మద్దతు కూడగట్టిన వాళ్లం అవుదాం, ఇతర కులాల సహకారం తీసుకున్న వాళ్లమవుతాం. సామ్రాజ్యవాద, బహుళజాతి కంపెనీల ఆగడాలను అరికట్టడానికి ప్రతీ గ్రామంలో ప్రజా మద్దతుతో మన కల్లును రక్షించుకున్న వాళ్ల మవుతాం.

కల్పవృక్షం ప్రాధాన్యతను చాటుదాం!

గౌడులు ఎంతో పుణ్యం చేసుకున్నారు! అందుకే తాటిచెట్టు – గౌడులకు కన్నతల్లి లాంటిది అని మన గౌడ పెద్దలు అంటారు. ఈ ప్రపంచంలో వేదాలు రచించిన వాటిని మన తాటి ఆకులపైన రాసి భద్రపరిచినారు, రామాయణ, భారత, భాగవతాలు తాటి తాళపత్ర ఆకులపైన రచించారు.

తాటి ఆకులకు ఉన్న చరిత్ర అంత గొప్పది. తాటిపండ్లు, తాటిముంజలు, తాటిగేగులు, తాటికల్లు, తాటినార, తాటిబెల్లం, తాటేకుఇల్లు, లాటి వ్యవసాయ పనిముట్లు, తాటి వంట చెఱకు, ఇలా ప్రతి ఒక్కటీ తాటి చెట్టునుండి వచ్చే వస్తువులు ఈ సమాజానికి ఉపయోగపడినవి. మానవ నాగరికత అభివృద్ధిలో తాటి చెట్టు పాత్ర ఎంతో ఉన్నతమైనది. అలాంటి తాటి చెట్టు మన గౌడజాతికి కన్న తల్లి లాంటిది కాబట్టి. తాటి చెట్టును గౌడులు అత్యున్నతంగా గౌరవించాలి. దాన్ని గౌరవించడం వల్ల మనల్ని మనం గౌరవించుకున్న వాళ్లమవుతాం. అందుకు ప్రతిగౌడు తాటి చెట్టు లోగోను తమ వాహనానికి వేసుకునే సంప్రదాయం రావాలి. గౌడులకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదని మనం ఈ సమాజానికి తెలియచెప్పాలి.

సర్వాయి పాపన్న జయంతి జరుపుకోవాలి

నాలుగు వందల సంవత్సరాల క్రితం దళిత బహుజనులను ఏకం చేసిన దళిత బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త. దళిత బహుజన ఆధునిక వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జరుపుకోవాలి. ప్రతి గ్రామంలో పాపన్న విగ్రహాన్ని నెలకొల్పి, పాపన్న ఆలోచన విధానాన్ని నేటి మన కొత్త తరానికి తెలియచెప్పాలి. పాపన్న లాంటి గొప్పవీరుడు మన కులంలో పుట్టి నందుకు మనం గర్వపడాలి. అందుకు మనం ప్రతి ఇంటిలో పాపన్న ఫోటోను పెట్టుకొని గౌరవించాలి. ఆయువు పట్టు రాజ్యాధికారంలోనే ఉన్నదన్న పాపన్న ఆలోచనను మనం ఆచరణ ద్వారా చూపాలి. అందుకు స్ఫూర్తిగా పాపన్న జయంతులు జరుపుకోవలసిన అవసరం మనందరిపై ఉంది.

గౌడ్‌లు బహుజనుల పైన బలహీనమైన దాడి!

గ్రామీణ ప్రాంతాలలో రెండున్నర దశాబ్దాల నుండి గౌడుల్లో బహుజనుల్లో రాజకీయ, సామాజిక, చైతన్యం పెరగడం ప్రారంభమైంది. ప్రశ్నించే శక్తి ప్రధానంగా గౌడుకులంలో మొదటి నుండి ఉంది. ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయడం, గ్రామాల్లో ఇతర అగ్రకులాలకు పోటీగా స్థానిక ఎన్నికల్లో నిలబడి గెలవడం గ్రామాల్లో జరుగుతుంది. ప్రధానంగా గ్రామాల్లో అగ్రవర్ణాలకు ధీటుగా వారిని ఎదురుక్కునే రాజకీయ సామర్థ్యం గౌడులకు పుష్కలంగా ఉంటాయి. వీటిని అగ్రవర్ణాలు జీర్ణించుకోలేవు. దానితో వారు పరోక్షమైన దాడులు చేస్తూ ఉంటారు. ఇందులో ముఖ్యమైనవి. గ్రామాల్లో తాటి చెట్లు ఎక్కువగా అగ్రకులం పొలాల్లో ఉంటాయి. దానితో వీరు చెట్లను ఎక్కనీయకుండా చేయడం, చెట్లగొలలు కొట్టి వేయడం, సగంకల్లు చెట్టుకు కావాలని అడగడం, దళితులను తాడిచెట్లు ఎక్కమని పురమాయించడం జరుగుతుంది. ఇది కాకుండ గౌడులను మానసికంగా బలహీనపరచడానికి చేతబడుల చేయించడం, బానామతుల రూపంలో బయపెట్టడం జరుగుతుంది. గ్రామాల్లో అపుడపుడే ఎదుగు తున్న నాయకులకు ఇలాంటి పరిణామాలు ఆటంకంగా మారుతాయి. ఇలాంటి విషయాల్లో కొందరు చైతన్యాన్ని ప్రదర్శించకుండా, అసలు విషయాన్ని మరిచిపోయి గందరగోళానికి గురి అవుతారు. మానసికంగా కృంగిపోతారు. ఇలాంటి విషయాలు గ్రామాల్లో కోకొల్లలుగా జరుగుతూనే ఉంటాయి. వీటిని గౌడ రాజకీయ శిక్షణ తరగతుల ద్వారా చైతన్యం చేయాలి. మరొక విషయం – ఎదుగుతున్న గౌడ నాయకులపైన అగ్రకులాలు, దాడులు చేయడం జరుగుతుంది. ఇది కాకుండ, ఏదైనా రాజకీయ పార్టీలో చురుగ్గా పాల్గొంటే కక్ష కట్టడం జరుగుతుంది. ఇక్కడ మరొక విషయం ఎవరైనా ఒక గౌడ నాయకుడు ఎదుగుతున్నాడంటే మొదటగా వాడి కాలు పట్టి గుంజేవాడు

మన గౌడే అయి ఉంటాడు. ఇది ఎంతో దురదృష్టకరమైన విషయం. గ్రామాల్లో మన గౌడులను – ఇతర బహుజన కులాలను బలహీనపరచడానికి అగ్రకులాలు, ఇతర బి.సి. కులాలనే పావులుగా వాడుకుంటాయి. అది మంత్రగాళ్ల రూపంలో కావచ్చు, హత్యలు చేయించడం కావచ్చు, అత్యాచారాలు చేయించడం కావచ్చు. ఏదైనా బలహీనమైన చెడు ప్రచారం చేయించడానికి కావచ్చు. అగ్రకులాలు నిప్పు అందిస్తే – బి.సి. కులాలు అంటి పెట్టే రకంగా పని చేస్తాయి. దాని నుండి బయట పడడానికి గౌడులు చైతన్యం అవుతూ, ఇతర బి.సి. కులాలను చైతన్యం చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకు దీర్ఘ కాలీకంగా చైతన్యమైన, శాస్త్రీయమైన ఆలోచనలతో గౌడులు ముందుకు పోవాలి. అపుడే మనం మన లక్ష్యాన్ని సాధిస్తాం.



దేశిని చిన్నమల్లయ్య గౌడ్
గౌడ ఉద్యమ నాయకులు



అయిలి వెంకన్న గౌడ్
కల్లుగీత వృత్తిదారుల సంఘం,
రాష్ట్ర అధ్యక్షులు



కురిమిల్ల నర్సింహ గౌడ్
గౌడ సంఘం నాయకులు



పంజాల రామాంజనేయులు
కాంగ్రెస్ నాయకులు



కందుకూరి మల్లేశం గౌడ్
గౌడ సంఘం నాయకులు



బజారు రామరాజు
గౌడ సంఘం నాయకులు



వేముల సాదం గౌడ్
రియల్ ఎస్టేట్



వి. బాలక్రిష్ణ గౌడ్
గ్లోబల్ ఇన్ఫోటెక్,
చిక్కడపల్లి



సుర్వి భాస్కర గౌడ్
రియల్ ఎస్టేట్ వ్యాపారి



బి. హనుమంతు గౌడ్
గౌడ సంఘం నాయకులు



కొత్త రవి గౌడ్
ఉపసర్పంచ్, చెంగిచెర్ల



కీ॥శే॥ కుమారి సుమలత
పెంబర్తి



నేను రూపొందించిన "సురాపానం" డాక్యుమెంటరీ సి.డి.ని, మాజీ హోంమంత్రి టి. దేవేందర్ గౌడ్ ఆవిష్కరిస్తున్న సందర్భం



గౌడ మహాగర్జన సదస్సులో శ్రీ చిన్నమల్లయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే, ప్రొ॥ ననుమాస స్వామి, అరవింద్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులతో...



కల్లుగీత వృత్తిదారుల సంఘం క్యాలెండ్ ఆవిష్కరణ



కల్లుగీత పాలసీ – ప్రభుత్వ వైఖరిపై
ఆం.ప్ర. కల్లుగీతవృత్తిదారుల సంఘం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం



"సురాపానం"
సి.డి.



"మేడారం జాతర"
సమ్మక్క–సారలక్క చరిత్రపై
నే వ్రాసిన పుస్తకం



హస్తకళలకు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వరంగల్ జిల్లా జనగామ మండలం. పెంబర్తి గ్రామంలో కల్లుగీత వృత్తి కుటుంబంలో అంబాల మల్లాగౌడ్, పెంటమ్మ దంపతులకు జన్మించాను. చిన్నతనం నుండి గౌడ్ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వృత్తిలో గౌడులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పనిచేస్తూనే వృత్తికి సంబంధించిన అనేక విషయాలపైన పరిశోధన చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు పూర్తి అవుతున్నా గీత వృత్తిలో ఆధునికీకరణ రాకపోవడంతో పాటు గీత వృత్తి సంక్షోభంలో పడింది. దీనికి ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యం. పరిపాలకులు మనవారు లేక పోవడం, ప్రస్తుత ప్రపంచకీకరణలో చేతివృత్తులన్నీ సంక్షోభంలో ఉన్నవి. ప్రపంచీకరణలో గౌడుల గీత వృత్తి స్థానం ఎక్కడ అంటే శూన్యమే. ప్రస్తుతం గీత వృత్తి ఆధునీకరణవైపు వయనించాలి. దానికి ప్రభుత్వాలపై వత్తిడి తేవాలి. వృత్తి సంఘాలు, కుల సంఘాలు రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలి. దానితోపాటు విద్య, ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాల్లో గౌడులు రాణించాలని, గౌడ, కల్లు గీత ఉద్యమాల్లో నిరంతరం పనిచేయడం జరుగుతుంది. ఈ సందర్భంగానే గౌడుల జీవన విధానంపై సురాపానం కల్లుగీత ఫిలిం డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయడం జరిగింది. గీత వృత్తిలో మరణాలు ఎన్నాళ్ళు ప్రచురణలు, నా స్వీయరచనలో వెలువడ్డాయి. నిరంతరం గౌడ, కల్లుగీత ఉద్యమంలో పనిచేస్తూనే ఎన్నో ప్రముఖ పత్రికలకు వ్యాసాలు రాయడం, గౌడ ఉద్యమ పత్రికలకు సహకరించడం, అందులో భాగంగానే నా భావాలను మీతో పంచుకోవడానికి అనేక సంవత్సరాలుగా పరిశోధన చేసి రాసిన గౌడుల చరిత్రను గౌడ్ అస్థిత్వం పుస్తక రూపంలో తీసుకురావాలని చేసిన ప్రయత్నాన్ని ఆదరిస్తారని ఆశిస్తూ....

మీ
అంబాల నారాయణగౌడ్

ముద్రణ : మల్లగౌడు సాహితి సంస్థ, హైద్రాబాద్.
Cell : 9949652024

